teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 45 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 20 జూలై 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## గూగుల్, మెటాకు ఈడి నోటీసు జారీ

ప్రధాన కార్యాలయం ముందు హాజరు కావాలని ఆదేశాలు

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్స్ పరిశీలిస్తున్న ఈడి






# స్థానిక ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు ముమ్మరం

డీపీవోలకు పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాలు

గ్రామాల వారీగా తనిఖీలు చేసి నివేదిక అందించాలని ఆర్డర్స్




రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పంచాయతీరాజ్ శాఖ ఏర్పాట్లు ముమ్మరం చేసింది. ఈ క్రమంలో అన్ని జిల్లాల డీపీవోలకు పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ అత్యవసర ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల సామగ్రి సేకరణ, వాటి పనితీరుపై శనివారమే మండలాలు, గ్రామాల వారీగా తనిఖీలు చేసి నివేదిక అందించాలని కోరింది. అవసరమైన చోట కొత్తవి సమకూర్చేందుకు ఇండెంట్ పంపాలని స్పష్టం చేసింది.




# టెలిగ్రామ్‌లో సినిమాలు చూసేవాళ్ళైతే.. జాగ్రత్త

## కొత్త సినిమాల పేరుతో సైబర్ మోసాలు

## తెలంగాణ పోలీసులు వార్నింగ్



తెలంగాణ బ్యూరో, జులై 19 (తీన్మార్ న్యూస్): కొత్త సినిమా విడుదలైందంటే చాలు కొంతమంది టెలిగ్రామ్ గ్రూపుల్లో వెతికి చూస్తుంటారు. పైరసీ సినిమాలు రికార్డ్ చేయడమే కాదు చూడటం కూడా నేరమే. కానీ చాలా మంది అది పట్టించుకోకుండా చూస్తుంటారు. అలా టెలిగ్రామ్‌లో సినిమాలు చూసేవాళ్లకు తెలంగాణ పోలీసులు వార్నింగ్ ఇచ్చారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు పెరిగిపోయిన సంగతి తెలిసిందే. సోషల్ మీడియాలో లింకులు పంపి, ఏపీకే ఫైల్స్ పంపి కీలకమైన

# నీ అంతుచూస్తాం

ఎంపీ రఘునందన్‌రావుకు మరోసారి బెదిరింపు కాల్

మావోయిస్టుల పేరుతో దుండగుల కాల్స్



హైదరాబాద్, జులై 19 (తీన్మార్ న్యూస్): మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు మరోసారి బెదిరింపు కాల్ కలకలం రేపింది. మావోయిస్టుల పేరుతో దుండగులు రఘునందన్ రావుకు కాల్ చేసి అంతుచూస్తామని హెచ్చరించారు. కాగా మావోయిస్టుల పేరుతో రఘునందన్ రావుకు

మిగతా 2 లో



# వరంగల్ జిల్లా ప్రజల కోరికను నెరవేర్చిన ప్రధాని

కాజీపేట రైల్వే కోచ్‌ను రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్

హైదరాబాద్, జులై 19 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా ప్రజల చిరకాల కోరిక అయిన కాజీపేట రైల్వే కోచ్‌ను ప్రధాని నరేంద్ర మోడీ నెరవేర్చారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శనివారం కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే

# తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

## బంగాళాఖాతంలో ద్రోణి.. ఉపరితల ఆవర్తనం ప్రభావం



.. వివరాలు 2లో



# సీఎంతో కులగణనపై నిపుణుల కమిటీ భేటీ

బీసీ రిజర్వేషన్లపై నివేదికను అందజేసిన కమిటీ

సుప్రీంకోర్టు విశ్రాంత జడ్జి నేతృత్వంలో సిద్ధమైన నివేదిక

హైదరాబాద్, జులై 19 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కులగణనపై నిపుణుల కమిటీ సమావేశమైంది. బీసీ రిజర్వేషన్లపై సిద్ధం చేసిన నివేదికను నిపుణుల కమిటీ సీఎంకు అందజేసింది. నివేదికలో ఆర్థిక, విద్య స్థితిగతులపై కీలకంగా పేర్కొన్నారు. సుప్రీంకోర్టు విశ్రాంత జడ్జి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలో ఈ కమిటీ నివేదిక సిద్ధం

మిగతా 2 లో

# మేడారం ఆధునీకరణ పనులపై ప్రభుత్వం దృష్టి

## ఆధునీకరణ పనులపై మంత్రి సీతక్క సమీక్ష

## ఆలయ ప్రాంగణాన్ని తీర్చిదిద్దాలని నిర్ణయం



ములుగు, జులై 20 (తీన్మార్ న్యూస్): మేడారంలోని సమ్మక్క సారలమ్మ ఆలయం ఆధునీకరణ పనుల పై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ మేరకు శనివారం సచివాలయం సమ్మక్క సారక్క ఆలయం ఆధునీకరణ పనులపై మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యార్, కమిషనర్ వెంకట్రావు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్, గిరిజన సాంస్కృతిక శాఖ అధికారులు, ఆలయ

మిగతా 2 లో

# తెలంగాణ రాష్ట్ర ఆదాయం పెంపుపై చర్చ

## భేటీ అయిన కేబినెట్ సబ్ కమిటీ






## వర్షాకాల సమావేశాలకు ముందు

# అఖిలపక్ష సమావేశం

జూలై 21న ప్రారంభంకానున్న వర్షాకాల సమావేశాలు

న్యూ ఢిల్లీ, జులై 19 (తీన్మార్ న్యూస్): సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు ముందు ప్రభుత్వం ఈరోజు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో, పార్లమెంటు ఉభయ సభలు సజావుగా సాగేందుకు ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీల

మిగతా 2 లో

## భారీ బందోబస్తు మధ్య హెచ్‌సీఏ


# జనరల్ బాడీ మీటింగ్

173 క్లబ్బుల కార్యదర్శులు మాత్రమే హాజరు



హైదరాబాద్, జులై 19 (తీన్మార్ న్యూస్): భారీ బందోబస్తు మధ్య ఉప్పల్ స్టేడియంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేష్ జనరల్ బాడీ మీటింగ్ జరిగింది. శనివారం ఉదయం జరిగిన ఈ సమావేశంలో కొత్త అంబుడ్స్ మెన్ గా సురేష్ కుమార్, ఎథిక్స్ ఆఫీసర్ గా కేసీ భాను ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి 173 క్లబ్బుల

మిగతా 2 లో



# హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఏకే సింగ్

## ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

.. వివరాలు 2లో

# స్థానిక ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు ముమ్మరం


తెలంగాణ బ్యూరో, జులై 19 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పంచాయతీరాజ్ శాఖ ఏర్పాట్లు ముమ్మరం చేసింది. ఈ క్రమంలో అన్ని జిల్లాల డీపీవోలకు పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ అత్యవసర ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల సామగ్రి సేకరణ, వాటి పనితీరుపై శనివారమే మండలాలు, గ్రామాల వారీగా తనిఖీలు చేసి నివేదిక అందించాలని కోరింది. అవసరమైన చోట కొత్తవి సమకూర్చేందుకు ఇండెంట్ పంపాలని స్పష్టం చేసింది. కాగా బీసీ రిజర్వేషన్లపై క్లారిటీ రాగానే నోటిఫికేషన్ విడుదలయ్యే ఛాన్స్ ఉంది. కాగా, తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు హైకోర్టు ఆదేశించడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు ముమ్మరం చేసింది. రెండు విడతల్లో సర్పంచ్ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అధికారులు సిద్ధమవుతున్నారు. ముందుగా, ఎంపీటీసీ ఆ తర్వాత సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు సమాచారం. గతంలో అనగా 2019 సర్పంచ్ ఎన్నికలు రెవెన్యూ డివిజన్ల వారీగా మూడు విడతలుగా జరిగేవి. కానీ ఈసారి రెండు విడతల్లోనే పూర్తి చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. దీనికి తగ్గట్టుగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 2019లో పంచాయతీ ఎన్నికలు మూడు విడతలుగా జరిగాయి. రాజకీయ పార్టీల గుర్తులు ఉండవు కాబట్టి ఫలితాలపై ప్రభావం ఉండదని అలా చేశారు. కానీ ఈసారి రెండు విడతల్లోనే పోలింగ్ పూర్తి కానుంది.







# టెలిగ్రామ్‌లో సినిమాలు చూసేవాళ్ళైతే.. జాగ్రత్త




మొదటి పేజీ తరువాయి

సమాచారాన్ని ఫోన్ నుండి దోచేస్తున్నారు. కాబట్టి టెలిగ్రామ్ లో కూడా కొత్త సినిమాల పేరుతో సైబర్ మోసాలు జరుగుతున్నాయని పోలీసులు హెచ్చరించారు. కొత్త సినిమాల కోసం ఎట్టి పరిస్థితుల్లోనూ లింక్స్ క్లిక్ చేయవద్దని వార్నింగ్ ఇచ్చారు. థర్డ్ పార్టీ యాప్స్, ఏపీకే ఫైల్స్‌తో డేటాను చోరీ చేస్తారని పేర్కొన్నారు. పైరసీ సినిమాల కోసం వెళ్లి ఖాతాలను ఖాళీ చేసుకోవద్దని సూచించారు. ఇదిలా ఉంటే సైబర్ నేరగాళ్లు అమాయకులకు గాలం వేసేందుకు కొత్త దారులు తొక్కుతున్నారు. ఛాన్స్ దొరికితే లక్షలు, కోట్లల్లో కాజేస్తున్నారు. కాబట్టి సైబర్ నేరాలపై పోలీసులు ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు.

# నీ అంతుచూస్తాం

మొదటి పేజీ తరువాయి

గతంలోనూ రెండుసార్లు బెదిరింపు కాల్స్ వచ్చాయి. గత నెలలో ఫోన్ చేసిన దుండగులు ఆపరేషన్ కగార్ ఆపాలంటూ హెచ్చరించారు. ఏపీ మావోయిస్టు కమిటీ ఆదేశాల మేరకు 5 బృందాలు ఇప్పటికే మధ్యప్రదేశ్ నుంచి హైదరాబాద్ వచ్చాయని దమ్ముంటే కాపాడుకోవాలంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. అయితే గతంలో వచ్చిన బెదిరింపు కాల్స్ పై రఘునందన్ రావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ బెదిరింపులపై ఆయన రాష్ట్ర డీజీపీ, మెదక్, సంగారెడ్డి ఎస్పీలతో పాటు సిద్ధిపేట సీపీకి ఫిర్యాదు చేశారు. మావోయిస్టుల బెదిరింపులు ఆయనకు ప్రత్యేక భద్రత కల్పించాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చింది.



# మేడారం ఆధునీకరణ పనులపై ప్రభుత్వం దృష్టి

మొదటి పేజీ తరువాయి

పూజారులు, నిపుణులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ పూజారుల కోరిక మేరకు భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో ఆధునీకరణ పనులు చేపట్టాలని ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఆదివాసీ గిరిజన సంస్కృతి, సమ్మక్క సారలమ్మల తెగువ ఉట్టిపడేలా ఆలయ ప్రాంగణాన్ని తీర్చిదిద్దాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. అమ్మల గద్దెల్లో ఎలాంటి మార్పులు చేయకుండా ఆలయ పరిసరాల్లో ఆధునీకరణ పనులు చేయనున్నట్లు వివరించారు. పూజారుల విశ్రాంతి గదులు, అత్యవసర సేవలు, భద్రత, వైద్య సిబ్బంది, మీడియా కోసం అదనపు వసతులు కల్పించేలా ప్రతిపాదనలు ఉన్నాయని వెల్లడించారు.

# వర్షాకాల సమావేశాలకు ముందు అఖిలపక్ష సమావేశం

మొదటి పేజీ తరువాయి

సహకారాన్ని కోరుతుంది. ఈ నెల 21 నుండి ఆగస్టు 21 వరకు జరిగే వర్షాకాల సమావేశాలు ఈ సమావేశాల్లో మొత్తం 21 సమావేశాలు జరుగుతాయి. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడుతూ, పార్లమెంటులో లేవనెత్తాల్సిన ముఖ్యమైన అంశాలపై చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. అంతేకాకుండా, జాన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు 2025, జాతీయ క్రీడా పాలన బిల్లు 2025 మరియు మర్చంట్ షిప్పింగ్ బిల్లు, 2024 వంటి ముఖ్యమైన చట్టాలను చర్చ మరియు ఆమోదం కోసం తీసుకోవాలని భావిస్తున్నట్లు ఆయన అన్నారు.

# హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఏకే సింగ్

హైదరాబాద్, జులై 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ హైకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ భవన్ లో శనివారం మధ్యాహ్నం 12:30 గటంలకు జస్టిస్ ఏకే సింగ్ తో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదార్లు, డీజీపీ, హైకోర్టు న్యాయమూర్తులు, తెలంగాణ మంత్రులు తదితరులు హాజరయ్యారు. కాగా తెలంగాణ హైకోర్టు ఏర్పాటైన తర్వాత జస్టిస్ ఏకే సింగ్ ఏడవ చీఫ్ జస్టిస్ గా నియమితులయ్యారు. త్రిపుర హైకోర్టు సీజేగా పనిచేస్తున్న ఆయన బదిలీపై తెలంగాణకు వచ్చారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన జస్టిస్ సుజయ్ పాల్ కోల్ కతా హైకోర్టుకు బదిలీ అయ్యారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ 1965 జులై 7నజన్మించారు. ఆయన ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్ బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు ఉత్తర ప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా పని చేశారు. 2001 లో జార[illegible]ండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012 జనవరి 24న జార[illegible]ండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార[illegible]ండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ గా 2022 నుంచి 2023 వరకు జార[illegible]ండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. 2023 ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు సీజేగా పదోన్నది పొందగా తాజాగా ఆయనను తెలంగాణ హైకోర్టుకు సీజేగా నియమిస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. ఈ సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు.



# తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు



తెలంగాణ బ్యూరో, జులై 19 (తీన్మార్ న్యూస్): బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. వీటి ప్రభావంతో శని, ఆది, సోమవారాల్లో ఉత్తర కోస్తాంధ్ర, యానాంలలో తేలికపాటి నుంచి ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని, ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే శని, ఆదివారాల్లో దక్షిణ కోస్తాంధ్రలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, కొన్ని ప్రాంతాల్లో ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని, గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. రాయలసీమలోనూ ఇదే పరిస్థితి ఉంటుందని వెల్లడించింది. తెలంగాణ విషయానికొస్తే ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. 9 జిల్లాల్లో భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది.

# తెలంగాణ రాష్ట్ర ఆదాయం పెంపుపై చర్చ

హైదరాబాద్, జులై 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ భేటీ అయింది. శనివారం రాష్ట్ర సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన సమావేశం అయింది. ఈ సమావేశానికి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఆదాయం పెంపుపై చర్చిస్తున్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, పరోక్ష పన్నులపై చర్చిస్తున్నట్లు సమాచరం. ప్రజలపై ఎలాంటి భారం మోపకుండా ఆదాయాన్ని సమకూర్చుకునే మార్గాలపై మంత్రివర్గ ఉప సంఘం చర్చించనున్నట్లు తెలుస్తోంది. అలాగే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలుతో పాటు తాజా పరిణామాలపై చర్చించినట్టు సమాచారం.

# సీఎంతో కులగణనపై నిపుణుల కమిటీ భేటీ

మొదటి పేజీ తరువాయి

చేసింది. కాగా, రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణలో కులగణన చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచామని గతంలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ దేశ ప్రజల గుండెచప్పుడు విన్నారని, అందుకే కులగణన చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీకి అభినందనలు తెలియజేశారు. మా ఒత్తిడికి తలొగ్గి ప్రధాని మోడీ కులగణనపై నిర్ణయం తీసుకున్నారనీ వివరించారు.

# గూగుల్, మెటాకు ఈడి నోటీసు జారీ

న్యూ ఢిల్లీ, జులై 19 (తీన్మార్ న్యూస్): ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసులకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఈడి టెక్ కంపెనీలు గూగుల్ మరియు మెటాకు నోటీసులు జారీ చేసింది. రెండు కంపెనీల ప్రతినిధులను సోమవారం ఢిల్లీ ప్రధాన కార్యాలయం ముందు హాజరు కావాలని ఈడి సమన్లు జారీ చేసిందని వర్గాలు తెలిపాయి. ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్‌ను ప్రారంభించడంలో డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల పాత్రను ఏజెన్సీ పరిశీలిస్తోంది.



# వరంగల్ జిల్లా ప్రజల కోరికను నెరవేర్చిన ప్రధాని



మొదటి పేజీ తరువాయి

మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కలిసి కిషన్ రెడ్డి పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. అనంతరం కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. వరంగల్ జిల్లా ప్రజల తరపున, అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున ప్రధాని నరేంద్ర మోడీకి, రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. సుమారు 40 ఏళ్లుగా వరంగల్ జిల్లాలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్ ఉందని గుర్తుచేశారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు హయాంలో కూడా ఈ కోచ్ ఫ్యాక్టరీ కోసం ప్రయత్నాలు జరిగాయని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత, కాజీపేటలో రైల్వే ఇంజన్లు, కోచ్‌లు, వ్యాగన్లు తయారీకి పరిశ్రమ ఏర్పాటు చేయాలన్న నిర్ణయాన్ని తీసుకుని, మంజూరు చేశారని అన్నారు. అనంతరం ప్రధాని మోడీ స్వయంగా ఇక్కడికి వచ్చి భూమిపూజ చేశారు. ఈ యూనిట్ ద్వారా సుమారు 3 వేల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు, అలాగే పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభిస్తాయి. నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తారనడానికి ఇది మరో సాక్ష్యం. తెలంగాణలో మొత్తం 40 రైల్వే స్టేషన్ల అభివృద్ధి జరుగుతోంది. వరంగల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి కూడా అందులో భాగమే. వరంగల్‌లో రింగ్‌రోడ్‌లో 50 శాతం పనులను కేంద్ర ప్రభుత్వం పూర్తిచేసింది. టెక్స్టైల్ ఇండస్ట్రీని మంజూరు చేసింది. వెయ్యి స్తంభాల గుడిలో మంటపాన్ని పునరుద్ధరించడం జరిగింది. అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా వరంగల్‌లో ఎయిర్‌పోర్ట్ అవసరం ఎంతో ఉందని నేను గత బీఆర్ఎస్ పాలన సమయంలో కేసీఆర్‌కి అనేకసార్లు లిఖితపూర్వకంగా విన్నవించాను. ఇప్పుడు కాంగ్రెసు ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఇదే విషయంపై విన్నవించాను' అని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమిని సేకరించి సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీకి అప్పగిస్తే, వరంగల్ ప్రజలకు విమాన రాకపోకల సౌకర్యం కలుగుతుంది. ప్రధాని మోడీ తెలంగాణకు ఏం ఇచ్చారు? బీజేపీ ఏం తెచ్చింది? అని కొందరు ప్రశ్నిస్తున్నారు. అలాంటి వారు తమ కళ్లు తెరిచి చూడాలి, చెవులుంటే వినాలి. మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా చూడాలని నేను కోరుతున్నాను. కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్వయంగా కాజీపేటకు వచ్చి రైల్వే మాన్యుఫాక్చరింగ్ పనులను పర్యవేక్షించడం. ఆయన రైల్వేల అభివృద్ధిపై చూపుతున్న నిబద్ధతకు నిదర్శనం. వందేభారత్ రైళ్లు, రైల్వేస్టేషన్ల అభివృద్ధి, రైల్వేల విస్తరణ వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో అశ్వినీ వైష్ణవ్ గారు తెలంగాణ రైల్వేల ముఖచిత్రాన్ని మారుస్తున్నారు అని కిషన్ రెడ్డి అన్నారు.

### వచ్చే ఏడు తయారీ ప్రారంభించనున్న కాజీపేట యూనిట్

రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

కాజీపేటలోని రైల్ తయారీ యూనిట్ వచ్చే ఏడాది నాటికి తయారీని ప్రారంభిస్తుందని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ శనివారం తెలిపారు. కేంద్ర బొగ్గు గనుల మంత్రి జి కిషన్ రెడ్డితో కలిసి యూనిట్ పురోగతిని సమీక్షించిన తర్వాత, ఈ సంవత్సరం చివరి నాటికి సివిల్ పనులు పూర్తవుతాయని, రైలు ఇంజిన్లు, కోచ్‌లు, వ్యాగన్లు మరియు మెట్రో రైలు కోచ్‌లను దశలవారీగా ఈ యూనిట్‌లో తయారు చేయవచ్చని, ఇది దేశంలోనే అతిపెద్ద రైల్వే తయారీ యూనిట్లలో ఒకటిగా నిలుస్తుందని మంత్రి చెప్పారు. భారతదేశ రైలు మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో మరియు దేశ ఆర్థిక పురోగతిని నడిపించడంలో కాజీపేట యూనిట్ కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి నొక్కిచెప్పారు. తెలంగాణలోని అన్ని రైలు ప్రాజెక్టులు మంచి వేగంతో పురోగమిస్తున్నాయని పేర్కొంటూ, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలనే చిరకాల స్వప్నాన్ని సాకారం చేసినందుకు ప్రధాని మోదీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# భారీ బందోబస్తు మధ్య "హెచ్సీఏ" జనరల్ బాడీ మీటింగ్

మొదటి పేజీ తరువాయి

కార్యదర్శులు మాత్రమే హాజరయ్యారు. ఈ సమావేశానికి గతంలో రద్దయిన 57 క్లబ్బుల కార్యదర్శులకు అనుమతి లేదని హెచ్సీఏ చెప్పడంతో ఆయా కార్యదర్శులను లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్తత నెలకొంది. ఉప్పల్ స్టేడియం దగ్గర భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆధ్వర్యంలో అనుమతి ఉన్న క్రికెట్ క్లబ్బుల కార్యదర్శులను మాత్రమే లోపలికి అనుమతిస్తున్నారు

అయితే ఓవైపు మీటింగ్ జరుగుతుండగా అడ్డుకునేందుకు తెలంగాణ క్రికెట్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. గతంలో రద్దైన 57 క్లబ్ లను జగన్ అధ్యక్షుడు అయ్యాక తిరిగి ఎంట్రీ ఇచ్చాయి. అయితే ఈ క్లబ్బులను ఈ 57 క్లబ్ లను యాక్టింగ్ హెచ్సీఏ ప్రెసిడెంట్ దల్జిత్ సస్పెండ్ చేశారు. దీంతో ఏజీఎం లో పాల్గొనేందుకు వచ్చిన 57 క్లబ్ కార్యదర్శులను లోపలకి రానువకుండా గేట్ దగ్గరే సిబ్బంది అడ్డుకున్నారు. రద్దుచేసిన క్లబ్బుల కార్యదర్శులను అనుమతించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ క్రికెట్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ధర్నాకు దిగారు. దీంతో ఉప్పల్ స్టేడియం దగ్గర ఉద్రికత్త నెలకొంది. మాజీ తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. ఇటీవల హైదరాబాద్




క్రికెట్ అసోసియేషన్ లో అక్రమాలు జరిగాయని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన సీఐడీ హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావుతోపాటు ట్రెజరర్ శ్రీనివాస్ రావు, సీఈఓ సునీల్ కంటే, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ జనరల్ సెక్రటరీ రాజేందర్ యాదవ్, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ అధ్యక్షురాలు కవితలను సీఐడీ అరెస్టు చేసింది. ఈ క్రమంలో జగన్మోహన్ రావుతోపాటు నిందితులకు మల్కాజిగిరీ కోర్టు పన్నెండు రోజుల రిమాండ్ విధించింది. ఇక ఈ అక్రమాల కేసులో రాజకీయ నాయకుల ప్రమేయంపై కూడా విచారణ జరపాలని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఇటీవల మరోసారి సీఐడీకి ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత పేర్లను సీఐడీకి ఇచ్చిన ఫిర్యాదులో టీసీఏ ప్రస్తావించడం గమనార్హం. బీసీసీఐ నుంచి వచ్చే నిధులను మళ్లించారంటూ టీసీఏ ఆరోపించింది.

# టీటీడీ ఉద్యోగులుగా ఉంటూ క్రిస్టియన్ మత అనుసరణ

**టీటీడీలో అన్యమతస్తుల వ్యవహారం.. మరో సంచలన పరిణామం**

**విజిలెన్స్ విభాగం రిపోర్టుతో 4ఉద్యోగుల సస్పెండ్**

**ఘటనపై స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్**





తెలంగాణ బ్యూరో, జులై 19 (తీన్మార్ న్యూస్): టీటీడీలో అన్యమతస్తుల వ్యవహారంలో మరో సంచలన పరిణామం చోటుచేసుకుంది. టీటీడీ ఉద్యోగులుగా ఉంటూ క్రిస్టియన్ మతాన్ని అనుసరిస్తున్నట్లు విజిలెన్స్ విభాగం రిపోర్టు ఇవ్వడంతో శనివారం నలుగురు ఉద్యోగులను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. స్పస్పెన్షన్‌కు గురైన వారిలో నాణ్యతా విభాగ డిప్యూటీ ఇంజినీర్ బి.ఎలిజర్, బర్డ్ ఆస్పత్రిలో స్టాఫ్ నర్సు ఎస్.రోసి, బర్డ్ ఆసుపత్రిలో గ్రేడ్-1 ఫార్మాసిస్ట్ ఎం.పేమావతి, ఎస్వీ ఆయుర్వేద ఫార్మసీలో విధులు నిర్వర్తిస్తున్న జి.అసుంత ఉన్నారు. అయితే టీటీడీలో అన్యమతస్తులపై సస్పెన్షన్ వేటు పై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన తన ఎక్స్ వేదికగా స్పందిస్తూ ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. అందులో మా డిమాండ్ ప్రకారం నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేయాలనే టీటీడీ నిర్ణయాన్ని మేము స్వాగతిస్తున్నాం. కానీ ఇది ప్రారంభం మాత్రమే. తిరుమలలో ఇప్పటికీ వందలాది మంది హిందువులు కాని వారు పనిచేస్తున్నారు. అలాంటి వారికి పవిత్ర స్థలంలో స్థానం లేదు. వారిని వెంటనే తొలగించాలి. ఆలయ పవిత్రత విషయంలో రాజీ పడకూడదు అని రాసుకొచ్చారు.

# బయట పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో తినకూడదు

**ఫుడ్ పాయిజన్‌కి దారితీసే అవకాశం ఉందని హెచ్చరిక**

**వాతావరణ హెచ్చరిక నేపథ్యంలో వైద్యశాఖ కీలక సూచనలు**



హైదరాబాద్, జులై 19 (తీన్మార్ న్యూస్): ఐదు రోజులపాటు భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రజలకు కీలక సూచనలు చేసింది. ముఖ్యంగా సమీప ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, తలుపులు కిటికీలను దోమలు రాకుండా తెరలతో కప్పివేయాలని సూచించింది. సెప్టిక్ ట్యాంక్ ఇతర నీటి నిల్వ ఉండే ప్రదేశాల్లో దోమలు సంతాన ఉత్పత్తి చేస్తాయని ఆయా ప్రాంతాల్లో మెష్‌లను వాడి పరిశుభ్రంగా ఉంచాలని కోరింది. ఇక వడకాచిన నీటిని మాత్రమే తాగాలని, భోజనానికి ముందు తర్వాత చేతుల పరిశుభ్రంగా కడగాలని కోరింది. బయట పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో తినకూడదని, ఇవి ఫుడ్ పాయిజన్‌కి దారితీసే అవకాశం ఉందని హెచ్చరించింది. బయట వ్యక్తులతో కరచాలనం వీలైనంతగా తగ్గించాలని, శానిటైజర్ వాడడం ద్వారా పరిశుభ్రత మెయింటైన్ చేయాలని కోరింది. ఎవరైనా జలుబు జ్వరం లాంటి లక్షణాలతో బాధపడితే వీలైనంత త్వరగా ఆసుపత్రిలో అడ్మిట్ చేయాలని కోరింది. ఇక స్థానిక ఆసుపత్రుల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, సిబ్బంది సహకారం తీసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలకు సూచించింది.

# నీటి హక్కుల కోసం బీఆర్ఎస్వీ జంగ్ సైరన్

**తెలంగాణ ప్రజల చైతన్యానికి 5 రోజుల కార్యక్రమ శ్రీకారం**




హైదరాబాద్, జులై 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ నీటి హక్కుల కోసం బీఆర్ఎస్వీ 'జంగ్ సైరన్' మోగించింది. బనకచర్ల ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీరుపై బీఆర్ఎస్ విద్యార్థి విభాగం బీఆర్ఎస్వీ రాష్ట్రవ్యాప్త పోరాటానికి సిద్ధమైంది. రాష్ట్రంలోని ప్రతి కాలేజీ, ప్రతి విద్యార్థికి కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ పార్టీలు బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణ ప్రాంత ప్రజలకు అన్యాయం చేస్తున్నాయని కరపత్రాల ద్వారా వివరించి చైతన్యం చేయాలనే ఉద్దేశంతో శనివారం నుంచి 5 రోజుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలోనే ఉస్మానియా యూనివర్సిటిలో బనకచర్ల ప్రాజెక్టు వలన రాష్ట్రానికి జరిగే అన్యాయాన్ని విద్యార్థులకు శాంతియుతంగా వివరిస్తుంటే పోలీసులు అడ్డుకుని, అక్రమంగా విద్యార్థి నాయకులను అరెస్టు చేసినట్లు బీఆర్ఎస్ తెలిపింది. అరెస్ట్ అయిన వారిలో రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు బాలు, కడారి స్వామి యాదవ్, పడాల సతీష్, బీఆర్ఎస్వీ నాయకులు తదితర విద్యార్థి నాయకులు ఉన్నారు. బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో తెలుగు విశ్వవిద్యాలయం, నాంపల్లి శాఖ విద్యార్థులను కలిసిన సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్ విద్యార్థులతో మాట్లాడారు. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కేంద్రంలోని కూకట్‌పల్లి ప్రభుత్వ కళాశాలలోని విద్యార్థులకు బనకచర్ల అంశంపై గురించి విద్యార్థులతో మాట్లాడారు. హైదరాబాద్ లోని స్థానిక ఇంటర్ జూనియర్ కాలేజీలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీశ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. జనగాం జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బీఆర్ఎస్వీ నాయకులు కరపత్రాలు పంచారు. పాలమూరు విశ్వవిద్యాలయంలో బీఆర్ఎస్వీ నాయకులు యూనివర్సిటీ ఫార్మసి కాలేజ్ విద్యార్థులకు బనకచర్ల ప్రాజెక్టుపై అవగాహన కల్పించారు. ఆదిలాబాద్ నియోజకవర్గ పరిధిలోని వివిధ కళాశాలలోని విద్యార్థులకు బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరపత్రాలు పంచారు. గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో బనకచర్ల అంశంపై విద్యార్థులకు వివరించారు. అదే విధంగా ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్, కరీంనగర్, కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా విద్యార్థులకు అవగాహనా సదస్సులు నిర్వహించారు.

# వసతి గృహాలలో ప్రత్యేక అధికారులు ఫుడ్ దృష్టి పెట్టాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా, జూలై 19 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనారిటీ అన్ని ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న పిల్లలకు ఫుడ్, సానిటేషన్, హెల్త్, విద్య నైపుణ్యత, మానసిక వికాసం, తదితర అంశాలపై ప్రత్యేక అధికారులు స్పెషల్ డ్రైవ్ ద్వారా తనిఖీలు నిర్వహించి నివేదికలు అందించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా ఈరోజు ఉదయం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు ప్రతి వసతి గృహానికి ఒక అధికారి నియమించి ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని ఆయన అన్నారు. ప్రభుత్వం కల్పించిన డైట్ మెలో ప్రకారం పిల్లలకు రుచికరమైన పౌష్టిక ఆహారం అల్పాహారం మధ్యాహ్న భోజనం రాత్రి భోజనం స్నాక్స్, తదితర అన్ని సౌకర్యాలు అందుతున్నాయో లేవో తనిఖీ చేయాలన్నారు, వసతి గృహాల పరిసర ప్రాంతాలలో ప్రతినిత్యం సానీటేషన్ నిర్వహిస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని ప్రతి విద్యార్థి యొక్క ఆరోగ్య నివేదికలు పరీక్షలు నిర్వహించి సిద్ధం చేయాలని సూచించారు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. వసతి గృహాలలో వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. విద్య నైపుణ్యత పెంపొందించడం కోసం ప్రభుత్వం కల్పించిన డిజిటల్ క్లాసులు, ఏఐ ద్వారా విద్య బోధనలు వినూత్నమైన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అవన్నీ ప్రతి వసతి గృహాలు, విద్యాసంస్థలలో అమలు చేయాలని, ప్రతి సబ్జెక్టులో ప్రతిభ కనబరచడానికి తీసుకోవలసిన చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆయన సూచించారు. పిల్లల యొక్క మానసిక, ఆరోగ్య స్థితిగతులను పరిశీలిస్తూ ఉండాలని అవసరం అయిన చోట మానసిక నిపుణుల చేత కౌన్సెలింగ్ నిర్వహించాలని, తద్వారా పిల్లలు ఉన్నతమైన స్థాయిలో రావడం కోసం దోహదపడతాయని ఆయన సూచించారు. ఈరోజు జిల్లా స్థాయి అధికారులు అందరూ వారికి కేటాయించిన వసతి గృహాలలో తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని ఆయన ఆదేశించారు. పై ఐదు అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఏలాంటి నిర్లక్ష్యానికి ఆస్కారం లేకుండా పకడ్బందీగా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# నాణ్యతకు మారుపేరు హైదరాబాద్ సువర్ణం జువెలర్స్

**వచ్చేసింది మన నల్లగొండకి సువర్ణం జువెలర్స్**



నల్గొండ జిల్లా, జూలై 19 (తీన్మార్ న్యూస్): నల్లగొండ పట్టణంలో సువర్ణం జువెలరీ హైదరాబాద్ షోరూం డైమండ్ ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ఎగ్జిబిషన్ జూలై 19 ,20 తేదీలలో ఎగ్జిబిషన్ కార్యక్రమం నల్గొండలో కొనసాగుతుంది. ఈ ఎగ్జిబిషన్లో వివిధ రకాల బంగారు ఆభరణాలు ప్రదర్శిస్తున్నారు మరియు అదే విధంగా విక్రయిస్తున్న కస్టమర్ లందరూ ఈ ఎగ్జిబిషన్ ని సందర్శించి డైమండ్ ఆభరణాలు చూడవచ్చని మరియు విక్రయించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మరియు వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ నల్లగొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య ముఖ్యఅతిథిగా విచ్చేశారు. వారు మాట్లాడుతూ నాణ్యతకు మారుపేరు సువర్ణం జువెలర్స్ వారు మన నల్లగొండ కి వచ్చి ఇక్కడ మేకింగ్ చార్జెస్ లేకుండా అమ్మకాలు జరపడం జరుగుతుంది. నాణ్యత గల బంగారు ఆభరణాలు కస్టమర్లు అందరూ సద్వినియోగం చేసుకోగలరని తెలియజేశారు. సువర్ణం జువెలర్స్ స్టోర్ మేనేజర్ కంతాల కార్తీక్ మాట్లాడుతూ

హైదరాబాద్ కు చెందిన ప్రముఖ జ్యూవెలరీ రిటైలర్ సువర్ణం జువెలరీ మార్ట్ క్యాపిటల్ మార్కెట్లోకి వచ్చి గత ఐదు సంవత్సరాలుగా అమ్మకాలు జరపడం జరుగుతుంది అదేవిధంగా హైదరాబాద్లో రెండు బ్రాంచ్ లు కూడా అక్కడికి వచ్చి కస్టమర్లు సద్వినియోగం చేసుకోవాలని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో సువర్ణం జ్యువెలర్స్ స్టోర్ మేనేజర్ మార్కెటింగ్ మేనేజర్ బొడ్డు సాయికుమార్, అదేవిధంగా సువర్ణ జువెలరీస్ ఉద్యోగులు కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.



# చలో గన్ పార్క్ కార్యక్రమంను విజయవంతం చేయండి : జవ్వాజి శంకర్



జగిత్యాల, జూలై 19 (తీన్మార్ న్యూస్): ఈరోజు జగిత్యాల జిల్లా %బట%, జిల్లా చైర్మెన్ జవ్వాజి శంకర్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ ఈనెల 22వ తేదీ మంగళవారం హైదరాబాదులోని అసెంబ్లీ దగ్గరలో ఉన్న గన్ పార్కకు ఉద్యమకారులందరూ కూడా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

**తెలంగాణ ఉద్యమకారుల ప్రధానమైన డిమాండ్స్**

1. ప్రతి ఉద్యమకారుని గుర్తించడానికి ఒక ప్రత్యేకమైన కమిటీ వేయాలి.
2. ప్రతి ఉద్యమకారునికి 250. గజాల స్థలం ఇవ్వాలి.
3. జార౦ండ్ తరహాలో ప్రతి ఉద్యమకారునికి ప్రతి నెల 25 వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలి.
4. ప్రతి ఉద్యమకారునికి గుర్తింపు కార్డుతో పాటు. ఉచిత బస్సు రైల్వే సౌకర్యాలు కల్పించాలి.
5. పదివేల కోట్లతో ఉద్యమకారుల సంక్షేమ బోర్డు నే ఏర్పాటు చేయాలి. అని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం లో జిల్లా చైర్మన్ జవ్వాజి శంకర్, ప్రధాన కార్యదర్శి భారతపు లింగారెడ్డి, వైస్ చైర్మన్ రాగుల రాజు, ఉపాధ్యక్షులు తన్నీర్ సత్యం రావు, ఉపాధ్యక్షులు జనగాం రాజిరెడ్డి, నియోజక వర్గ కన్వీనర్ కొంద్ర ప్రేమ్ కుమార్, సంయుక్త కార్యదర్శి పరకాల వేణుగోపాల్,కార్యదర్శి బోగోజీ రాజేష్ ఖన్నా, నాయకురాలు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ ఆలయ ఆధునీకరణ పనులపై సీతక్క సమీక్ష



ములుగు జిల్లా, జూలై 19 (తీన్మార్ న్యూస్): మేడారంలోని సమ్మక్క సారలమ్మ ఆలయ ఆధునీకరణ పనులపై రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సమీక్ష సమావేశం. హాజరైన దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యార్, కమిషనర్ వెంకట్రావు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా, గిరిజన సాంస్కృతిక శాఖ అధికారులు, ఆలయ పూజారులు, నిపుణులు. పూజారుల కోరిక మేరకు భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో ఆధునీకరణ పనులు చేపట్టాలని ప్రభుత్వ నిర్ణయం. ఆదివాసీ గిరిజన సంస్కృతి, సమ్మక్క సారలమ్మ ల తెగువ ఉట్టిపడేలా ఆలయ ప్రాంగణాన్ని తీర్చిదిద్దాలని నిర్ణయం. అమ్మల గద్దెల్లో ఎలాంటి మార్పులు చేయకుండా ఆలయ పరిసరాల్లో ఆధునీకరణ పనులు. పూజారుల విశ్రాంతి గదులు, అత్యవసర సేవలు, భద్రత, వైద్య సిబ్బంది, మీడియా కోసం అదనపు వసతులు కల్పించేలా ప్రతిపాదనలు.

# ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం

**ఆయిల్ పామ్ రైతును అభినందించిన జిల్లా కలెక్టర్**

మహబూబాబాద్, జులై 19 (తీన్మార్ న్యూస్): సాంప్రదాయ పంటలకు భిన్నంగా, మహబూబాద్ జిల్లా సిరోల్ మండలం గ్రామానికి చెందిన ప్రతాపని పుల్లయ్య తనుకున్న మొత్తం పది ఎకరాలు వ్యవసాయ భూమి లో 8 ఎకరాల విస్తీర్ణంలో పామ్ ఆయిల్ పంట సాగు చేసి రికార్డ్ స్థాయిలో మూడున్నర సంవత్సరాల్లోనే ఒక ఎకరానికి ఏడు టన్నులు చొప్పున మొత్తం 56 (యాభై ఆరు) టన్నులు దిగుబడి సాధించి, శనివారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో ద్వారా రూ.8 (ఎనిమిది ) లక్షలు చెక్ పొందినారు. సదరు రైతును అభినందిస్తూ, జిల్లాలో నీటి వసతి కలిగిన ప్రతి రైతు కూడా ఆయిల్ పామ్ పంట వైపు మొగ్గు చూపే విధంగా సకల చర్యలు చేపట్టాలని ఆయిల్ ఫెడ్, ఉద్యాన, పట్టు మరియు వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలి. మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు ప్రత్యామ్నాయ పంటల సాగు గడప గడపకు ఆయిల్ పామ్ సాగు ఒక ఎకరానికి పామాయిల్ గెలల దిగుబడి పది టన్నులు ఒక ఎకరానికి లక్షకు పైగా ఆదాయం నెలనెలా స్థిరమైన ఆదాయం ఆయిల్ పామ్ తోనే సాధ్యం. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు.మరియన్న, జిల్లా వ్యవసాయ అధికారి అజ్మీరా.శ్రీనివాస్ రావు, రైతులు, సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పీ హైస్కూల్లో శానిటరీ వెండింగ్ మెషిన్ ఇన్సినరేటర్‌ను ఏర్పాటు



మహాదేవపూర్, జూలై 19 (తీన్మార్ న్యూస్): మహాదేవపూర్ మండలంలోని ప్రభుత్వ బాలికల జెడ్పీ హైస్కూల్ (గర్ల్స్) లో శానిటరీ వెండింగ్ మెషిన్ మరియు ఇన్సినరేటర్‌ను పైలట్ ప్రాజెక్ట్‌గా ఏర్పాటు చేశారు. రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ శుక్రవారం ఏర్పాటు చేపించారు. బాలికల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని సబ్ కలెక్టర్ తెలిపారు. విద్యార్థినుల అవసరాలను గుర్తించి, వారికి శుభ్రమైన మరియు సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు ఈ చర్యలు తీసుకున్నామని తెలిపారు. విద్యార్థినుల ఆరోగ్యం మరియు శుభ్రతకు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.

# పదవుల కోసం ఏనాడూ పార్టీ మారలేదు

- బిఆర్ఎస్ నుంచి రావడానికి అనేక కారణాలు
- ఇక నుంచి స్ట్రేట్ ఫైట్..
- హుజూరాబాద్ కార్యకర్తలతో ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు



**హైదరాబాద్, జూలై 19:** హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా అని బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హుజూరాబాద్ నుంచే అనేక పోరాటాలు చేశామన్నారు. కొందరు సామాజిక మధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి నుంచి బయటికి రావడానికి అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. తాను పదవుల కోసం పార్టీ మారలేదని చెప్పారు. హైదరాబాద్‌లోని శామీర్‌పేటలో హుజూరాబాద్ భాజపా కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో సీఎంగా ఉన్న కేసీఆర్‌కు నా నిర్ణయాలు మొహమాటం లేకుండా చెప్పాను. గతంలో హుజూరాబాద్ ఉపఎన్నికల్లో ప్రజల ఆత్మగౌరవం గెలిచింది. నేను అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా. గతంలో హుజూరాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో నా ఓటమికి చాలా మంది కుట్రలు చేశారు. ఇదే సందర్భంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కి పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. ఇక నుంచి అక్కడ స్ట్రేట్ ఫైట్ ఉంటుందని.. స్ట్రీట్ ఫైట్ మాత్రం ఉండదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలను దాటి తాను ముందుకు వచ్చానని చెప్పుకొచ్చారు. శత్రువుతో కొట్లాడవచ్చు కానీ కడుపులో కత్తులు పెట్టుకొనే వారితో పోరాటం చేయలేమని విమర్శించారు. భారతీయ జనతా పార్టీలో అన్నిరకాల అంశాలని పరిగణనలోకి తీసుకుంటారనే ఈ పార్టీలో చేరానని చెప్పుకొచ్చారు. రాజకీయాల్లో కొంతమంది ఉంటారని.. ఇతరులను ఎదగనివ్వకుండా చేయడమే వాళ్ల పని విమర్శించారు. కచ్చితంగా హుజురాబాద్ వస్తా.. మీ వెంట ఉంటానని హామీ ఇచ్చారు. తనను ఏడుసార్లు గెలిపించారని... ఎవరికీ భయపడేది లేదని రాజేందర్ స్పష్టం చేశారు. రాజకీయాల్లో చిన్న మనస్కులు, కురుస మనస్తత్వం ఉన్న వాళ్లు ఉంటారని తెలిపారు. వాళ్లు కడుపులో కత్తులు పెట్టుకొని ఉంటారుని.. అలాంటిది వారితో యుద్ధం చేయడం కష్టమే కానీ ఎదురెల్లి నిలబడాలని చెప్పుకొచ్చారు. ఇక నుంచి హుజురాబాద్‌లో ప్రతి మండలానికి ఒక కార్యాలయం ఉంటుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రులు రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ,కేసీఆర్ లాంటి వాళ్లతో తాను కొట్లాడానని గుర్తుచేశారు. సముద్రంలో తుఫాన్ వచ్చే ముందు సైలెంట్‌గా ఉంటదని చెప్పుకొచ్చారు. తన లాంటి వాళు మాట్లాడితే సమాజం రియాక్ట్ అవుతుందని.. తాను ప్రజల నుంచి వచ్చిన వాడినని, ప్రజలే తనకు న్యాయ నిర్ణేతలని ఈటెల స్పష్టం చేశారు.

# మన సంస్కృతిని కాపాడుకోవాలి

- తెలుగు వర్సిటీ ప్రతిభా పురస్కారాల్లో మంత్రి వివేక్



హైదరాబాద్, జూలై 19: మన సంస్కృతిని ను కాపాడుకోవాలని.. కల్చర్ బాగుంటేనే మంచి ఆలోచనలతో ముందుకు వెళ్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్శటీలో 2024 ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి వివేక్ ముఖ్య అతిథిగా హాజరై.. విజేతలకు అవార్డులు ప్రదానం చేశారు. మొత్తం 12 రంగాల్లో విశేషమైన సేవలు అందించిన వారికి అవార్డులు అందజేసిన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు యూనివర్సిటీ వాళ్ళు చాలా చిన్న విషయాలను గుర్తించి అవార్డులు ఇవ్వడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. మేం వీ6 ఛానెల్ పెట్టినప్పుడు ఛానెల్ లోగో ఏది పెట్టాలని చాలా ఆలోచన చేశామని.. ఎందుకంటే ఆకర్షణీయమైన లోగో ఉంటే పబ్లిక్‌తో మంచి కనెక్టవిటీ- ఏర్పడుతుందని అన్నారు. అందుకే సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీకి మంచి లోగో తయారు చేసినందుకు లక్క నరేందర్‌కు అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. తాను ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో చదువుకున్నప్పటికీ.. రాజకీయాల వల్ల తెలుగుతో అనుబంధం పెరిగిందని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వాళ్ళను ఏకం చేయడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు మంత్రి వివేక్.



## నో బ్యాగ్‌డేలో ఆకట్టుకున్న విద్యార్థులు

కరీంనగర్, జూలై 19: జాతీయ విద్యావిధానంలో భాగంగా ప్రతి మూడో శనివారం నో బ్యాగ్ డే పాలసీని తీసుకొచ్చిన విషయం తెలిసందే. రోజూ కేజీలకొద్దీ బ్యాగులు మోస్తూ ఇబ్బంది పడే విద్యార్థులకు నెలలో ఒకరోజు పుస్తకాల మోత లేకుండా.. స్కూల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడమే దీని ఉద్దేశం. ఇందులో భాగంగా శనివారం కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వ స్కూల్ లో నిర్వహించిన నో బ్యాగ్ డే కార్యక్రమం ఆకట్టుకుంది. దేశంలోని వివిధ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా స్టూడెంట్స్ చేసిన ప్రోగ్రామ్స్ ఇప్పుడు అందరి దృష్టినీ ఆకట్టుకున్నాయి. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో నో బ్యాగ్ డే సందర్భంగా .. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం నిర్వహించారు ఉపాధ్యాయులు. ప్రతినెల మూడో శని వారం పుస్తకాల సంచులు లేకుండా స్కూలుకు వచ్చేలా నో బ్యాగ్స్ డే కార్యక్రమం ఈ పాఠశాలలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించారు. హర్యాణా సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులు ప్రదర్శించారు. హర్యాణా సంప్రదాయ దుస్తులు ధరించి, జానపద నృత్యాలతో అలరించారు. హర్యాణా భాష, ఆచారాలు, ఆహారం, వేషభూషణాలపై విద్యార్థుల ఆకర్షణీయ ప్రదర్శనలు చేశారు. ఆ తర్వాత తెలంగాణ బోనాల పండుగను కూడా ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో పోతరాజు వేషాలు వేయించి ప్రదర్శించారు. విద్యార్థుల ప్రదర్శనలను తల్లిదండ్రులు, గ్రామస్తులు, స్థానికులు చూసి మెచ్చుకున్నారు.

## బందోబస్తు ఉప్పల్‌లో క్రికెట్ అసోసియేషన్ మీటింగ్

**అంబుడ్స్‌మెన్‌గా సురేష్ కుమార్, ఎథిక్స్ ఆఫీసర్‌గా కేసీ భాను ఎన్నిక**



**హైదరాబాద్, జూలై 19:** భారీ బందోబస్తు మధ్య ఉప్పల్ స్టేడియంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేష్ జనరల్ బాడీ మీటింగ్ జరిగింది. శనివారం ఉదయం జరిగిన ఈ సమావేశంలో కొత్త అంబుడ్స్ మెన్ గా సురేష్ కుమార్, ఎథిక్స్ ఆఫీసర్ గా కేసీ భాను ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి 173 క్లబ్బుల కార్యదర్శులు మాత్రమే హాజరయ్యారు. ఈ సమావేశానికి గతంలో రద్దయిన 57 క్లబ్బుల కార్యదర్శులకు అనుమతి లేదని చెప్పడంతో ఆయా కార్యదర్శులను లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్తత నెలకొంది. ఉప్పల్ స్టేడియం దగ్గర భారీ బందోబస్తు ఏర్పాటు- చేశారు. రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆధ్వర్యంలో అనుమతి ఉన్న క్రికెట్ క్లబ్బుల కార్యదర్శులను మాత్రమే లోపలికి అనుమతిస్తున్నారు అయితే ఓవైపు మీటింగ్ జరుగుతుండగా అడ్డుకునేందుకు తెలంగాణ క్రికెట్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. గతంలో ర్దదైన 57 క్లబ్ లను జగన్ అధ్యక్షుడు అయ్యాక తిరిగి ఎంట్రీ- ఇచ్చాయి. అయితే ఈ క్లబ్బులను ఈ 57 క్లబ్ లను యాక్టింగ్ ఐఈఆ ప్రెసిడెంట్ దల్జిత్ సస్పెండ్ చేశారు. దీంతో ఆఏః లో పాల్గొనేందుకు వచ్చిన 57 క్లబ్ కార్యదర్శులను లోపలకి రానువకుండా గేట్ దగ్గరే సిబ్బంది అడ్డుకున్నారు. రద్దుచేసిన క్లబ్బుల కార్యదర్శులను అనుమతించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ క్రికెట్ జాయింట్ యాక్షన్ కమిటీ- సభ్యులు ధర్నాకు దిగారు. దీంతో ఉప్పల్ స్టేడియం దగ్గర ఉద్రికత్త నెలకొంది. మాజీ తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ- చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. ఇటీవల హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లో అక్రమాలు జరిగాయని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన సీఐడీ హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావుతోపాటు- -టెజరర్ శ్రీనివాస్ రావు, సీఈఓ సునీల్ కంటే, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ జనరల్ సెక్రటరీ రాజేందర్ యాదవ్, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ అధ్యక్షురాలు కవితలను సీఐడీ అరెస్టు చేసింది. ఈ క్రమంలో జగన్మోహన్ రావుతోపాటు- నిందితులకు మల్కాజిగిరీ కోర్టు పన్నెండు రోజుల రిమాండ్ విధించింది. ఇక ఈ అక్రమాల కేసులో రాజకీయ నాయకుల ప్రమేయంపై కూడా విచారణ జరపాలని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఇటీ-వల మరోసారి సీఐడీకి ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీ-ఆర్, ఎమ్మెల్సీ కవిత పేర్లను సీఐడీకి ఇచ్చిన ఫిర్యాదులో టీసీఏ ప్రస్తావించడం గమనార్హం. బీసీసీఐ నుంచి వచ్చే నిధులను మళ్లించారంటూ టీసీఏ ఆరోపించింది.



# సాగర్ క్రస్ట్ గేట్ల నుంచి నీరు లీక్

**గతంలో మరమ్మత్తులు చేసినా కానరాని ఫలితం**

**నాగార్జునసాగర్, జూలై 19:** తాజాగా ప్రాజెక్టులోని నాలుగు క్రస్ట్ గేట్ల నుంచి నీరు లీకవుతోంది. దీంతో ఆందోళన నెలకొంది. బహుళార్థసాధక ప్రాజెక్టు నాగార్జునసాగర్‌కు ఎగువన ఉన్న శ్రీశైలం నుంచి వస్తున్న భారీ వరదతో సాగర్ జలాశయం నిండుకుండను తలపిస్తోంది. అయితే, సాగర్ క్రస్ట్ గేట్ల ద్వారా నీరు లీకేజీ కావడంతో ముప్పు పొంచి ఉందని నిపుణులు హెచ్చరికలు చేస్తున్నారు. జలశయానికి భారీగా వరద నీరు వచ్చినప్పుడల్లా స్పిల్‌వే దెబ్బతింటూనే ఉంది. వాస్తవానికి సాగర్ గేట్ల సామర్థ్యం 20 లక్షల క్యూసెక్కులు కాగా, భారీ వరదలతో దెబ్బతిన్నచోట్ల మొదట్లో చిన్న చిన్న మరమ్మతులు చేశారు. 2009లో భారీగా వరద పోటెత్తినప్పుడు స్పిల్‌వే దెబ్బతింది. దీంతో 2010-12 లో రూ.40 కోట్లతో మరమ్మతులు చేపట్టారు. అప్పుడు జాతీయ నిర్మాణ సంస్థ (ఎన్ఏసి) సూచించిన మేరకు కాంక్రీట్ మిక్స్‌డ్ డిజైన్ ప్రకారం సిలికా ప్యూమ్, స్టీల్‌వైర్ ఫైబర్‌తో గుంతలను పూడ్చారు. ఆ ప్రాంతాల్లో ఎక్కడో ఒకచోట మినహాయిస్తే స్పిల్‌వే ఇంతవరకూ దెబ్బతినలేదు. మళ్లీ కొత్త ప్రాంతాల్లో గుంతలు పడినచోట అదే పద్ధతిలో మరమ్మతులు చేస్తే డ్యామ్‌కు భద్రత చేకూరుతుంది. 2012 లో స్పిల్‌వే భారీగా దెబ్బతింది. డ్యాం స్పిల్‌వేకు ఎం 60 కాంక్రీట్ వాడినప్పటికీ ఫలితం లేకపోయింది. ఏటా మరమ్మతులు చేస్తున్న పరిస్థితులు మెరుగుపడటం లేదు. ఆ తర్వాత 2013, 2020, 2021 సంవత్సరాల్లో వచ్చిన వరదలకు స్పిల్‌వేపై సుమారు 30 మీటర్ల లోపు భారీగుంతలు ఏర్పడ్డాయి. స్పిల్ వే మరమ్మతులకు నిధులు విడుదల చేయాలని ఇంజనీర్లు పలుమార్లు అప్పటి రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదికలు పంపించారు.గుంతల పరిమాణం పెరగడంతో రాష్ట్ర ప్రభుత్వం 2022లో రూ.20 కోట్లు- మంజూరు చేసింది. నాగార్జునసాగర్ జలాశయానికి రోజుకు 5 నుంచి 7 లక్షల క్యూసెక్కుల మేర నీరు రావడంతో అధికారులు అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేశారు. కోట్లాది రూపాయలు వెచ్చించి సాగర్‌కు ఏటా మరమ్మతులు చేస్తున్నా పరిస్థితులు మెరుగుపడటం లేదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్పిల్ వే మరమ్మతు పనులకు సంబంధించి రూపకల్పనలో భాగంగా రూ.20 కోట్ల వ్యయంతో 2023 మార్చిలో మొదటి దశ పనులు ప్రారంభించి చివరి దశ పనులు 2023 అక్టోబర్‌లో పూర్తి చేశారు. అయితే ఈ పనులను చేపట్టిన స్వప్న కన్‌స్ట్రక్షన్ గ్రూప్ కంపెనీ గతంలో ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల నుంచి నీటి విడుదల ద్వారా వరద ఉద్ధృతికి ఏర్పడిన సుమారు 10 అడుగుల లోతు గుంతలను ఆధునిక పద్ధతుల ద్వారా పూడ్చామని, రాబోయే వరద ఉద్ధృతికి ఈ భారీ గుంతలకు వేసిన కాంక్రీట్ చెదిరిపోకుండా ఉండడానికి విదేశాల నుంచి ప్రత్యేకంగా తెప్పించిన 'ఎం 60 గ్రేడ్ సిలికాన్ ఫైబర్ రీ ఇన్ఫోర్స్ డ్ కాంక్రీట్'ను ఉపయోగించామని తెలిపారు. గుత్తేదార్లు చేపట్టిన మరమ్మతుల్లో నాణ్యత లేకపోవడంతో వరదల్లో మళ్లీ గుంతలు ఏర్పడ్డాయి. నిర్లక్ష్యమే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. గుత్తేదార్లు నిర్మాణంలో నాణ్యత లోపాలు సాగునీటి ప్రాజెక్టుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రతి ఏటా ప్రవాహ ఉద్ధృతికి అవి పెద్దవై పోతున్నాయి. వీటిని ఉపేక్షిస్తే సాగర్ భద్రతకు ముప్పు అని ఇంజినీర్లు చెబుతున్నారు. తాజాగా ప్రాజెక్టులోని నాలుగు క్రస్ట్ గేట్ల నుంచి నీరు లీకవుతోంది. సాగర్ ప్రాజెక్టుకు మొత్తం 26 క్రస్ట్ గేట్లు- ఉన్నాయి. వాటిలో 8, 23, 24, 25వ నంబర్ క్రస్ట్ గేట్ల నుంచి వరద బయటకు వస్తోంది. నాలుగు గేట్లకు రబ్బర్ సీల్ నీరు కిందికి వెళ్తోంది. ఇలా ప్రతిరోజూ 70 క్యూసెక్కుల నీరు లీకవుతున్నట్లు- తెలుస్తోంది. అయితే మేలోనే ఆ గేట్లకు అధికారులు మరమ్మతులు చేశారు. అయినప్పటికీ నీరు లీకవుతుండటం పట్ల నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఉరేసుకుని గురుకుల విద్యార్థి ఆత్మహత్య



**నిజామాబాద్, జూలై 19:** ఆర్మూర్ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం (బైపిసి) చదువుతున్న విద్యార్థి గడ్డం సంతోష్ శనివారం చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు. కామారెడ్డి జిల్లా, నిజాంసాగర్ మండలం, ఆరేపల్లి గ్రామానికి చెందిన సంతోష్ ఉదయం కళాశాల ఆవరణలో నిర్వహించిన వ్యాయామంలో పాల్గొన్నాడు. కళాశాలకు వెళ్లడానికి స్నానం చేసి వస్తానని స్నేహితులతో చెప్పి టవల్ తీసుకుని కళాశాల గోడ దూకి కళాశాల గ్రౌండ్ వెనుక గల చెట్టు-కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని సహచర విద్యార్థులు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. విద్యార్థుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఎస్‌హెచ్‌ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు. విద్యార్థి మృతికి కారణాలు తెలియరాలేదని అన్నారు.

## స్కూల్ బిల్డింగ్‌పై నుంచి పడి టెన్త్ విద్యార్థి మృతి



**హైదరాబాద్, జూలై 19:** 10వ తరగతి విద్యార్థి స్కూల్ బిల్డింగ్ పై నుంచి కిందపడి మృతి చెందాడు. ఈ విషాధ ఘటన మియాపూర్‌లోని మధుర నగర్‌లో జరిగింది. రిజ్వాన్ (15) అనే బాలుడు మధురనగర్‌లోని సెయింట్ మార్టిన్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నాడు. రోజుమాదిరిగానే శనివారం పాఠశాలకు వెళ్లిన రిజ్వాన్.. ప్రమాదవశాత్తూ స్కూల్ బిల్డింగ్ నాలుగో అంతస్తు నుంచి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన రిజ్వాన్‌ను పాఠశాల సిబ్బంది హుటాహుటిన ఆసుపత్రికి తరలించింది. గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రిజ్వాన్ మరణించాడు. కుమారుడి మృతితో రిజ్వాన్ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు.మృతుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. రిజ్వాన్ ప్రమాదవశాత్తూ కిందపడ్డడా.. లేక మరేదైనా కారణం ఉందా అన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు.




# మాయమవుతున్న మానవ విలువలు!

మాయమవుతున్నడమ్మా..మనిషన్న వాడు అన్న చందంగా మన సమాజాం తయార య్యింది. హత్యలు, హత్యాచారాలు, అకృత్యాలు నిత్యకృత్యం అయ్యాయి. అమ్మాయిలు కనిపిస్తే అత్యాచారం చేసి చంపేస్తున్నారు. కాలేజీలకు వెళ్లాలంటేనే భయంకర పరిస్థితులు ఉన్నాయి. తోటి విద్యార్థి లేదా పాఠాలు చెప్పే టీచర్లు ఎవరు కాటేస్తారో తెలియని పరిస్థితి ఉంది. అత్యాచారంతో పాటు ఏకంగా హత్యలు చేసేస్తు న్నారు. ప్రతిఘటించినా కిరాతకంగా చంపేస్తున్నారు. మృగాళ్ల రాక్షసప్రవృత్తి మితిమీరి పోతోంది. భర్తలను చంపే భార్య..భార్యలను చంపే భర్తలు..ప్రేమ పేరుతో చంపే కుర్రాళ్లు..ఒంటరిగా వెళ్ళిన అమ్మాయిని కాపుకాసి ఎత్తుకెళ్లు హత్యాచారం చేయడం వంటివన్నీ నిత్యం చూస్తున్నాం. ఉపాధ్యాయ విద్యార్థిని పట్ల ఓ అధ్యాపకుడే వేధింపులకు పాల్పడితే..; కళాశాలకు వెళ్లిన విద్యార్థిని విగతజీవిగా తుప్పల్లో పడి ఉంటే.. మహిళలకు ఇంకేం భద్రత ఉన్నట్లు.. భర్తలను వదించుకునే భార్యల క్రమసంఖ్య పెరుగు తోంది. ప్రియుడి మోజుల చంపేవారు కొందరు.. ప్రియురాలి కోసం భార్యలను వదిలించుకునే వారు మరికొందరు... ఆస్తుల పంచాయితీల్లో అన్నాతమ్ములమనే భావన పోతోంది. అన్నను తమ్ముడు చంపడమో.. తమ్ముడిని అన్నను చంపడమో మామూలు విషయం అయ్యింది. మద్యానికి బానిసలై తల్లిదండ్రులను కడతేరు-స్తున్నారు. తల్లులను, తండ్రులను కడతేర్చడానికి వెనకాడడం లేదు. ఇలా దేశంలో ఎక్కడ చూసినా రోజుకు డజన్ల కొద్దీ సంఘటనలు వినాల్సి వస్తోంది. పోలీసులు అన్నా..జైలు అన్నా భయం లేకుండా పోతోంది. కొన్ని రోజులు జైలుకు వెళ్లి వద్దాంలే అన్న ధోరణి కనిపిస్తోంది. జైలుకు వెళతామన్న జ్ఞానం లేకుండా కడతేరు స్తున్నారు. ఇక అత్యాచార ఘటనలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఇటీవల హైదరాబాద్‌లో ఓ కూతరు ప్రియుడితో కలసి తల్లిని హత్య చేయించింది. వరంగల్‌లో ప్రియురాలు మోజులో పడి భార్యను నిర్లక్ష్యం చేయడంతో ఇటీవల ఓ డెంటిస్ట్ ఆత్మహత్య చేసుకుంది. ఇలా ఒకటనికాదు..వందలకొద్దీ అనేక ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. సమాజంలో పడిపోతున్న విలువలు, పెరుగుతున్న విష సంస్కృతికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. కోల్‌కతాలో వరుస హత్యాచార ఘటనలు.. ఆందోళన కలిగించాయి. కోల్‌కత్తా లాకాలేజీ విద్యార్థినిపై సహ విద్యార్థుల అత్యాచారం,ఐఐఎం విద్యార్థినిపై కళాశాల హాస్టల్లోనే అఘాయిత్యం జరిగాయి. బెంగాల్‌లో అధికార పార్టీకి చెందిన విద్యార్థి సంఘం నాయకులు ఈ దుర్మార్గం వెనుక ఉన్నారని వార్తలు వచ్చాయి. గతేడాది ఆగస్టు 9వ తేదీన కోల్‌కతాలోని ఆర్‌జి కర్ హాస్పటల్లో జూనియర్ డాక్టర్ అత్యాచారానికి, హత్యకు గురి కావడం దేశవ్యాప్త ఆందోళనలకు దారి తీసింది. జాతీయ నేర నివారణ విభాగం గణాంకాల ప్రకారం.. దేశంలో రోజుకు 86 అత్యాచారాలు నమోదవుతున్నాయి. ఇందులో 90 శాతం దారుణాలు తెలిసిన వ్యక్తుల ద్వారానే జరుగు తుండడం గమనార్హం. బాధితుల్లో 10 శాతం మంది 18ఏళ్ల లోపు వారు కాగా, 66శాతం మంది 18-30 ఏళ్ల లోపువారు. దేశంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న హత్యాచార ఘటనలు ఆందోళన కలిగిస్తున్నారు. దేశంలో,రాష్ట్రంలో విద్యార్థినులపై జరుగుతున్న దారుణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సామాజికంగా, శాంతిభద్రతల పరంగా మన వెనుక బాటుతనాన్ని, పాలకుల నిర్లక్ష్య, నిర్లిప్త ధోరణులను ఎత్తి చూపుతు న్నాయి. చదువుకునే చోట విద్యార్థినులకు తగిన భద్రత కరువైన సంఘటనలు ఇటీవల అనేకం వెలుగు చూశాయి. విద్యా నైపుణ్యాలను అందించి, వికాసానికి తోడ్పాడాల్సిన విద్యాలయ ప్రాంగణాలు కూడా అమ్మాయిల పట్ల అభద్రతా వలయాలుగా మారటం విచారకరం. ఒడిషాలో బిఇడి విద్యార్థిని ... తనపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న అధ్యాపకుడి మీద ఫిర్యాదు చేసినా యాజమాన్యం పట్టించుకోకపోవడం దారుణం. బాధితురాలి ఆవేదనపై సంబంధిత అధికారులు, పోలీసులు తగు విధంగా స్పందించనప్పుడు - అది వేధించేవాడికి మరింత బలమవుతుంది. ధైర్యాన్ని కూడగట్టుకొని ఫిర్యాదు చేసిన బాధితురాలి ఆత్మస్థయిరాన్ని దెబ్బ తీస్తుంది.ఈ దుస్థితే భవిష్యత్తు లో ఉపాధ్యాయినిగా ఎదగాల్సిన విద్యార్థిని బలన్మరణానికి దారి తీసింది. ఫిర్యాదు చేసినప్పుడు స్పందించని కళాశాల యాజమాన్యంపైనా, అధికారుల పైనా ఒడిశాలో పెద్దఎత్తున నిరసన వ్యక్తమవు తోంది. విద్యార్థి సంఘాలు గురువారం రాష్ట్ర బంద్ పాటించాయి. కడప జిల్లా పొద్దుటూరుకు చెందిన ఇంటర్ విద్యార్థిని కళాశాలకు వెళ్లి, గండికోటలో అనుమానాస్పద స్థితిలో విగతజీవిగా కనిపించింది. ఏం జరిగిందో పోలీసు దర్యాప్తులో తేలాల్సి ఉంది. కొద్ది రోజుల క్రితం కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో పారా మెడికల్ విద్యార్థినులు... తమను ల్యాబ్ అసిస్టెంటు, మరో ముగ్గురు సిబ్బంది లైంగిక వేధింపులకు గురి చేస్తున్నట్టు ఫిర్యాదు చేశారు. ఏలూరులోని స్పోర్ట్స్ అథారిటీ- ఆఫ్ ఇండియా కేంద్రంలో క్రీడాకారిణుల పట్ల కోచ్‌లు లైంగిక వేధింపులకు పాల్పడినట్టు- గత నెలలో వచ్చిన వార్తలు సంచలనం కలిగించాయి. చదువుకున్న చోట, శిక్షణ పొందుతున్న చోట విద్యార్థినులకు రక్షణ లేకపోవటం అత్యంత విచారకరం. తమ మాట వినకుంటే భవిష్యత్తుకు నష్టం కలిగిస్తామన్న బెదిరింపులతో కొంతమంది శిక్షకులు, అధ్యాపకులు, సిబ్బంది వికృత చేష్టలకు పాల్పడడం నిత్య కృత్యంగా మారుతోంది. ఇలాంటి వాటిపై కొద్దిపాటి సమాచారం తమ దృష్టికి వచ్చినా యాజమాన్యాలూ, అధికారులూ తక్షణ చర్యలు తీసుకోవాలి. ఏ పేరుతో ఆలస్యం చేసినా అది దుర్మార్గుల దుశ్చేష్టలకు ఊతమిచ్చినట్టే అవుతుంది. అలాగే, నేర నిరూపణ చేయటంలోనూ పోలీసు యంత్రాంగం తరచూ విఫలమ వుతోంది. సంచలనం కలిగించిన ఆయేషా, రిషితేశ్వరి ఉదంతాలు రెంటిలోనూ నిందితులకు శిక్ష పడలేదు. దర్యాప్తులో చోటు- చేసుకునే వైఫల్యాలు కూడా నేర ప్రవర్తకులకు పరోక్ష ధైర్యాన్నిస్తాయి. ఈ విష సంస్కృతికి అడ్డుకట్ట వేయాలంటే కఠిన శిక్షలు విధాల్సిందే. మరణశిక్షలకు సైతం వెనకాడరాదు. అలాగే చిన్నిప్పటి నుంచే విలువలతో కూడా పాఠ్యాం శాలు బోధించాలి. మన కుటంబ వ్యవస్థ గురించి బోధనలు జరగాలి. హితోపదేశాలకు సంబంధించిన పాఠాలు చెప్పాలి. మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్లుగా మన పాఠ్యాంశాలను మార్చుకోవాల్సి ఉంది. ఉరుకులు పరుగుల జీవితంలో పిల్లల నడవడిని తల్లదండ్రులు పట్టించుకోవడం లేదు. మళ్లీ మన విద్యావిధానం, విలువలు, సంస్కృతి తదితర అంశాలనో బోధనగా చేర్చి మార్పునకు కృషిచేయాల్సి ఉంది. సమజాంలో టీచర్లు ముందుగా మారాలి. రాజకీయ నాయకులు, మేధావులు ఉత్తమ విద్యావిధానం కోసం పాటుపడాలి. అప్పుడే కొంతయినా మార్పు రాగలదు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై దుమారం

- పైలట్ ఆత్మహత్యే కారణమంటూ అమెరికన్ మీడియా కథనాలు
- మండిపడుతూ లీగల్ నోటీసులు పంపిన పైలట సంఘాలు



**న్యూఢిల్లీ, జూలై 19:** అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి పైలట్‌నే కారణమంటూ అంతర్జాతీయ మీడియా ఊదరగొట్టింది. పైలట్ ఆత్మహత్య చేసుకోవడం వల్లే ఎయిరిండియా బోయింగ్ విమానం కూలిపోయిందంటూ వార్తలు వండి వార్చాయి. అయితే ఈ కథనాలను మొదటి నుంచి పైలట్ సంఘాలు ఖండిస్తూనే ఉన్నాయి. తుది రిపోర్ట్ రాక ముందే ఎలా తప్పుడు కథనాలు ప్రసారం చేస్తారంటూ యూనియన్లు మండిపడ్డాయి. తాజాగా ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌లకు పైలట్ సంఘాలు లీగల్ నోటీసులు పంపించాయి. తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాయి. పాశ్చాత్య మీడియాతో ప్రాథమిక నివేదికను తప్పుగా అర్థం చేసుకుందని పైలట్ సంఘాలు ధ్వజమెత్తాయి. ఇదిలా ఉంటే మీడియా కథనాలను అమెరికా దర్యాప్తు సంస్థ ఎన్‌టీఎస్‌బీ కూడా తీవ్రంగా ఖండించింది. ఊహాజనిత కథనాలు ప్రసారం చేస్తున్నారంటూ కొట్టిపారేసింది. ఈ నేపథ్యంలో పైలట్ సంఘాలు మండిపడుతున్నాయి. అంతర్జాతీయ మీడియా క్షమాపణ చెప్పాలని యూనియన్లు కోరారు. ఈ మేరకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌లకు లీగల్ నోటీసు జారీ చేసింది. కాక్‌పిట్ వాయిస్ రికార్డింగ్‌లో.. పైలట్‌ల్లో ఒకరు మరొకరిని ఎందుకు కట్-ఆఫ్ చేశావని అడుగుతున్నట్లు వినబడింది. మరొక పైలట్ తాను అలా చేయలేదని ప్రతిస్పందించాడు అని ప్రాథమిక నివేదిక తెలిపింది. అయితే విమానంలో 11ఎ దగ్గర కూర్చున్న ప్రయాణీకుడు విశ్వాష్‌కుమార్ రమేష్ ప్రాణాలతో బయటపడ్డాడు. అతడు దర్యాప్తు అధికారులతో మాట్లాడుతూ.. విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే పెద్ద శబ్దం రావడంతో ఆగిపోయిందని చెప్పాడు. ఆకుపచ్చ, తెలుపు లైట్లు- మిణుకుమిణుకుమంటున్నాయని పేర్కొన్నాడు. క్రాష్ కాకుండా చూసేందుకు పైలట్లు- తీవ్ర ప్రయత్నాలు చేసినట్లు-గా రమేష్ తెలిపాడు. కానీ అంతలోనే కూలిపోయిందని చెప్పాడు. ఇక విమానం కూలిపోక ముందు కేవలం 625 అడుగుల ఎత్తులోనే ఉంది. అదే 3,600-4,900 అడుగుల ఎత్తులో ఉంటే మాత్రం విమానం ప్రమాదానికి గురి కాకుండా నియంత్రించొచ్చు. అందువల్లే పైలట్లకు సాధ్యం కాలేదు. జూన్ 12న అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఎయిరిండియా విమానం లండన్‌కు బయల్దేరింది. టేకాఫ్ అయిన కొన్ని సెకన్లకే విమానం సమీపంలోని హాస్టల్‌పై కూలిపోయింది. ఒక్కరు మినహా 241 మంది చనిపోయారు.హాస్టల్‌లో మెడికోలు కూడా చనిపోయారు. ఇలా మొత్తం 271 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల కుటుంబాలకు ఎయిరిండియా రూ.కోటి పరిహారం అందించింది.

# అక్రమ సంబంధంతో భర్తను కడతేర్చిన భార్య

## ఢిల్లీలో వెలుగుచూసిన మరో ఘటన

**న్యూఢిల్లీ,జూలై19:** ఇష్టంలేని పెళ్లిళ్లు, అక్రమ సంబంధాలు, అత్తింటిలో వేధింపులు వంటి కారణాలతో భార్యలు భర్తలను అడ్డు తొలిగించుకుంటున్న ఘటనలు వరుసగా వెలుగు చూస్తున్నాయి. తాజాగా ఢిల్లీలో ఇలాంటి హత్యే ఒకటి జరిగింది. మృతుడి కజిన్‌తో కలిసి నిందితురాలు ఈ దారుణానికి ఒడిగట్టింది. ఢిల్లీకి చెందిన సుస్మిత జులై 13న తన భర్త కరణ్‌దేవ్(36)కు కరెంట్ షాక్ తగిలిందని ఆసుపత్రికి తీసుకొచ్చింది. అతడిని పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. ప్రమాదమని నమ్మిన కరణ్ కుటుంబసభ్యులు పోస్ట్‌మార్టం అవసరం లేదని చెప్పారు. కానీ, ఈ కేసులో సుస్మిత, మృతుడి బంధువు రాహుల్ తీరుపై అనుమానం వచ్చిన పోలీసులు మృతదేహాన్ని శవపరీక్షకు తరలించారు. అటు కరణ్ సోదరుడికి కూడా అనుమానం వచ్చి సుస్మిత ఇన్‌స్టా చాటింగ్‌ను పరిశీలించాడు. అందులో ఆమె రాహుల్‌తో మర్డర్ ప్లాన్ గురించి చర్చించి నట్లు గుర్తించిన అతడు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చాడు. కరణ్ అడ్డు తొలగించుకునేందుకు తొలుత నిందితులు భోజనంలో నిద్ర మాత్రలు ఇచ్చారు. తర్వాత అతడు స్పృహ కోల్పోయే వరకు ఎదురుచూశారు. మోతాదుకు మించి నిద్ర మాత్రలు వేసుకుంటే.. ఎంతసేపటిలో మరణం సంభవిస్తుందో కూడా వారు నెట్‌లో వెతికారు. ఆ మాత్రలు తీసుకున్నా కరణ్ ఊపిరి ఆగకపోవడంతో.. ప్రమాదంగా చిత్రీకరించేందుకు కరెంట్ షాక్ ఇచ్చారు. చాటింగ్ ద్వారా వెల్లడైన ఈ వివరాల ఆధారంగా పోలీసులు నిందితులను కస్టడీలోకి తీసుకున్నారు. దర్యాప్తులో ఆమె



నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. కరణ్ తనను డబ్బు కోసం వేధించేవాడని, దాంతో తాను తీవ్ర మనోవేదనకు గురయ్యానని ఆమె వెల్లడించింది. ఘటనపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

# చురుకుగా నైరుతి రుతుపవనాలు

## తెలంగాణలో పలుచోట్ల వర్షాలు

హైదరాబాద్, జూలై 19: నైరుతి రుతు పవనాల ప్రభావంతో తెలంగాణలో రానున్న రెండ్రోజులు భారీ వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణకేంద్రం సంచాలకురాలు కె.నాగరత్న తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మరో ఐదురోజులపాటు- మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. ఈ ఐదు రోజులు ఎల్లో అలర్ట్, మూడో రోజు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు చెప్పారు. తెలంగాణలోని వికారాబాద్, రంగారెడ్డి, ములుగు, భద్రాద్రి, జయశంకర్, జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపారు. ఈ ఏడాది షెడ్యూల్ కంటే ముందుగానే నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించినప్పటికీ ఆశించిన వర్షాలు కురవలేదు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు విత్తనాలు వేసి వర్షం కోసం ఎదురుచూశారు. వర్షాలు కురవాలని పూజలు చేశారు. ఎట్టకేలకు వరుణ దేవుడు కరుణించాడు. తెలంగాణలో కుండపోత వానలు కురుస్తున్నాయి. శుక్రవారం అత్యధిక వర్షపాతం నమైదైంది. ఆకాశానికి చిల్లుపడినట్లుగా కుండపోత వానలు కురిశాయి. రోడ్లు కాలువలను తలపించాయి. లోతట్టు- ప్రాంతాలు జలమయమయ్యాయి. చెరువులు, కుంటలు జలకళను సంతరించుకుంటున్నాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ గుడ్ న్యూస్ అందించింది. తెలంగాణలో ఇక విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. నైరుతి రుతుపవనాలు తిరిగి యాక్టివ్ అయినట్లు- తెలిపింది. మరో రుతుపవన ద్రోణి ఏర్పడే అవకాశం ఉందని.. మరో ద్రోణి ఏర్పడితే భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాబోయే నాలుగు రోజుల పాటు- తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురువనున్నట్లు- తెలిపింది. ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న రుతుపవన ద్రోణి.. దక్షిణ కోస్తా మీదుగా కొనసాగుతున్న ఉపరితల చక్రవహాక ఆవర్తనం.. నేడు తెలంగాణ తీరానికి దగ్గరగా ద్రోణి.. దక్షిణ తెలంగాణ జిల్లాల్లో నేడు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. భారీ వర్షాలు కురిసే అవకాశం.. ఉండడంతో హైదరాబాదీలు అలెర్ట్ గా ఉండాలని ఐఎండీ సూచన.. జీహెచ్‌ఎంసీ.. డీఆర్‌ఎఫ్ తో పాటు- సంబంధిత అధికారులను అలెర్ట్ చేసింది.

# భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

## హైదరాబాద్ వాసులకు మంత్రి పొన్నం సూచన



**సిద్దిపేట, జూలై 19:** హైదరాబాద్‌లో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. జిహెచ్‌ఎంసి విభాగం ప్రత్యేక చర్యలు తీసుకుందని అన్నారు. హైదరాబాద్‌లో వర్షాలపై స్వయంగా ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో ఎక్కడైనా ఇబ్బందుల ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇప్పటికే జీహెచ్‌ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్, హైడ్రా కమిషనర్, పోలీస్ కమిషనర్, వాటర్ వర్క్, ఇతర అధికారులను అప్రమత్తం చేసినట్లు- చెప్పారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 25 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను జాప్యం లేకుండా త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.



# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం

## రోడ్లన్నీ జలమయంతో వాహనాదారుల ఇక్కట్లు

## నైఋుతి ప్రభావంతో భారీ వర్షాలకు అవకాశం

**హైదరాబాద్, జూలై 19:** హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో రహదారులు జలమయం అయ్యాయి. జవహర్‌నగర్‌లో రోడ్లపై భారీగా వరద ప్రవహిస్తోంది. శ్రీవేంకటేశ్వర కాలనీని వరద నీరు ముంచెత్తింది. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లలేక ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా గ్రేటర్ పరిధిలో మరోసారి కుండపోతగా వర్షం కురిసింది. జీడిమెట్ల, కొంపల్లి, సుచిత్ర, బాలానగర్, బోయినపల్లి, ఆల్వాల్, మల్కాజ్‌గిరి, మౌలాలి, బేగంపేట్, మలక్‌పేట్, చార్మినార్, ముషీరాబాద్, అబిడ్స్, కోటి, హిమాయత్ నగర్, కాచిగూడ, లక్డీకాపూల్, ఖైరతాబాద్, అమీర్ పేట్, అశోక్ నగర్, సికింద్రాబాద్, ఉప్పల్, ముషీరాబాద్, బంజారాహిల్స్, ఓయూ, తార్నాక, నాచారం, మల్లాపూర్, హబ్సిగూడ, కొత్తపేట, హయత్ నగర్, వనస్థలిపురం, ఎల్‌బీ నగర్, దిల్‌సుఖ్‌నగర్, చంపాపేట, సరూర్‌నగర్, గాజుల రామారం, కుత్బుల్లాపూర్, నిజాంపేట్, మియాపూర్, లింగంపల్లి, బాచుపల్లి, హఫీజ్‌పేట్, ఈసీఐఎల్, కప్రా, నేరేడ్‌మెట్, విద్యానగర్, నల్లకుంట తదితర ప్రాంతాల్లో వాన దంచికొట్టింది. తీవ్ర వర్షం కారణంగా రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ఆఫీసు నుంచి ఇళ్లకు వెళ్లే -టైమ్ కావడంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు-న్నారు. రానున్న రెండు గంటల్లో నగరంలో పలు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షం కురిసే అవకాశముందని ఏఐఃఈ పేర్కొంది. ప్రజలు ఇళ్ల నుంచి బయటకురాకూడదని.. ముఖ్యంగా వరదనీటితో నిండిన ప్రాంతాల్లో తిరగకూడదని హెచ్చరించింది. వర్షాల కారణంగా ఏమైన సమస్యలు తలెత్తితే వెంటనే 040-29555500, 9000113667 టోల్ ఫ్రీ నెంబర్లు కాల్ చేయాలని సూచించింది.



# బూడిద గుమ్మడికాయలను అంత తేలిగ్గా తీసిపారేయకండి..



## వీటితో కలిగే లాభాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు..!

గుమ్మడికాయల్లో మనకు రెండు రకాల కాయలు అందుబాటులో ఉంటాయన్న విషయం విదితమే. సాధారణ గుమ్మడికాయలను అందరూ తింటారు. కానీ బూడిద గుమ్మడికాయలను మాత్రం కేవలం దిష్టి తీయడానికి లేదా గుమ్మం వద్ద దిష్టి తగలకుండా కట్టేందుకు మాత్రమే ఉపయోగిస్తారు. వాస్తవానికి బూడిద గుమ్మడికాయ కూడా మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. బూడిద గుమ్మడికాయతో జ్యూస్ తయారు చేసి రోజూ తాగితే అనేక లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు. అలాగే దీంతో వంటకాలను కూడా చేసి తినవచ్చు. 100 గ్రాముల బూడిద గుమ్మడికాయను తింటే అందులో 96 శాతం నీరే ఉంటుంది. 17 క్యాలరీల శక్తి మాత్రమే లభిస్తుంది. 4 గ్రాముల పిండి పదార్థాలు, 3 గ్రాముల ఫైబర్, 1 గ్రాము ప్రోటీన్లు ఉంటాయి. అలాగే వీటిలో విటమిన్లు సి, బి1, బి2, బి3, బి5, బి6లతోపాటు క్యాల్షియం, ఐరన్, పొటాషియం, ఫాస్ఫరస్, మెగ్నీషియం, జింక్, మాంగనీస్ అధికంగా ఉంటాయి.

**బరువు తగ్గేందుకు..**

బూడిద గుమ్మడికాయల్లో 96 శాతం మేర నీరే ఉంటుంది కనుక ఈ కాయలను తిన్నా లేదా జ్యూస్‌ను తాగినా శరీరానికి చల్లదనం లభిస్తుంది. శరీరంలో ఉండే వేడి పోతుంది. శరీరంలో ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. డీహైడ్రేషన్ సమస్య రాకుండా ఉంటుంది. శరీరంలో ఎలక్ట్రోలైట్స్ సమతుల్యంలో ఉంటాయి. దీంతో శరీరం యాక్టివ్‌గా, చురుగ్గా ఉంటుంది. బూడిద గుమ్మడికాయలతో మనకు చాలా తక్కువ క్యాలరీలు లభిస్తాయి. పైగా ఫైబర్ ఉంటుంది కనుక దీన్ని తిన్నా లేదా జ్యూస్‌ను తాగినా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువు సమస్యతో ఇబ్బంది పడుతున్నవారు బూడిద గుమ్మడికాయను తింటుండాలి. దీంతో బరువును తగ్గించుకోవచ్చు. బరువు నియంత్రణలో ఉంటుంది.

**జీర్ణ వ్యవస్థకు..**

బూడిద గుమ్మడికాయల్లో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. ఈ కాయలను తింటే కడుపు ఉబ్బరం తగ్గుతుంది. ఈ కాయలు సహజసిద్ధమైన ఆల్కలైన్ స్వభావాన్ని కలిగి ఉంటాయి. అందువల్ల శరీరం లేదా జీర్ణాశయంలో అధికంగా ఉండే ఆమ్లాలను బయటకు పంపుతాయి. బూడిద గుమ్మడికాయలు ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. ఈ కాయలను తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణ సంబంధ సమస్యలు రాకుండా చూస్తుంది. ఈ కాయలను తింటే అనేక రకాల బి విటమిన్లు లభిస్తాయి. ఇవి మన శరీరానికి శక్తి నిరంతరం అందేలా చూస్తాయి. దీంతో శరీరం చురుగ్గా ఉంటుంది. ఉత్సాహంగా పనిచేస్తారు. యాక్టివ్‌గా ఉంటారు. తీవ్రమైన అలసట, నీరసం సైతం తగ్గిపోతాయి.

**మానసిక ఆరోగ్యానికి..**

బూడిద గుమ్మడికాయ మెదడుపై రిలాక్స్ ఫీలింగ్ ను కలగజేస్తుంది. అందువల్ల ఈ కాయలను తింటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. ఈ కాయలను తింటే శరీరంలో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. లివర్, కిడ్నీలు డిటాక్స్ అవుతాయి. ఆయా భాగాల్లో ఉండే వ్యర్థాలను శరీరం సులభంగా బయటకు పంపుతుంది. దీంతో రోగాలు రాకుండా ఉంటాయి. ఇలా బూడిద గుమ్మడికాయలతో మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కనుక ఈ కాయలను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

# దురదతో ఇబ్బంది పడుతున్నారా?

## ఈ 5 సహజ చిట్కాలు మీకోసమే!

వర్షాకాలంలో చర్మ సంబంధిత సమస్యలు చాలా వేగంగా పెరుగుతాయి. మీరు కూడా తరచుగా దురదతో బాధపడుతుంటే, మీ కోసం కొన్ని ఇంటి నివారణలు ఉన్నాయి. ఈ 5 వస్తువులను ఉపయోగించడం ద్వారా, వర్షాకాలంలో దురద నుండి మీరు వెంటనే ఉపశమనం పొందవచ్చు. ఆ నివారణలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**రాతి ఉప్పు**

దురద నుండి ఉపశమనం పొందడానికి రాతి ఉప్పును ఉపయోగించవచ్చు. రాతి ఉప్పులో క్రిమినాశక, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి చర్మ దురద, ఇన్ఫెక్షన్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. వర్షాకాలంలో చేతులు, కాళ్ళు కడుక్కోవడానికి లేదా స్నానం చేయడానికి ఉపయోగించే నీటిలో కొద్దిగా రాతి ఉప్పును కలపండి. ఇది తేమ వల్ల కలిగే దురద నుండి ఉపశమనం కలిగిస్తుంది. చర్మం కూడా శుభ్రంగా ఉంటుంది.



**నిమ్మకాయ**

దురద నుండి ఉపశమనం కలిగించడంలో నిమ్మకాయ చాలా ప్రభావవంతంగా పనిచేస్తుందని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. నిమ్మకాయ సహజంగా క్రిమినాశక, యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటుంది. శరీరంలోని ఏ భాగంలోనైనా దురద, ఎరుపు దద్దుర్లు ఉంటే దూది సహాయంతో ప్రభావిత ప్రాంతంపై నిమ్మరసాన్ని పూయండి. ఇది దురదను తగ్గిస్తుంది. చర్మ సంక్రమణ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. కోతలు లేదా గాయాలపై నిమ్మకాయను పూయకూడదని గుర్తుంచుకోండి, ఎందుకంటే ఇది చికాకు కలిగిస్తుంది.

**పసుపు**

ఆహారంలో ఉపయోగించే పసుపు ఔషధ గుణాలకు నిలయం. దీనిని ఆయుర్వేదంలో ఔషధంగా పరిగణిస్తారు. పసుపులో శోథ నిరోధక, క్రిమినాశక లక్షణాలు ఉన్నాయి. దురద, మంట ఉంటే పసుపును పేస్ట్ లా చేసి ప్రభావిత ప్రాంతంపై పూయండి. ఇది చర్మపు మంటను తగ్గిస్తుంది. దురద నుండి ఉపశమనం కలిగిస్తుంది. పసుపు చర్మాన్ని మృదువుగా చేస్తుంది. ఇన్ఫెక్షన్‌ను నివారిస్తుంది.

**కలబంద జెల్**

కలబంద జెల్ వాడటం వల్ల దురద నుండి ఉపశమనం లభిస్తుంది. కలబందలో చల్లబరిచే పదార్థాలు ఉంటాయి, ఇవి దురదను వెంటనే తగ్గిస్తాయి. వర్షాకాలంలో, మీ చర్మం మంటగా, దురదగా ఉన్నప్పుడు కలబంద ఆకు నుండి తాజా జెల్ తీసుకొని ప్రభావిత ప్రాంతంపై రాయండి. ఇది చర్మాన్ని చల్లబరుస్తుంది. ఇన్ఫెక్షన్ నుండి కాపాడుతుంది.

**పుదీనా**

వర్షాకాలంలో దురద నుండి ఉపశమనం పొందడంలో తాజా పుదీనా ఆకులు కూడా ప్రభావవంతంగా ఉంటాయి. పుదీనా ఆకులను గ్రైండ్ చేసి, దాని పేస్ట్‌ను దురద ఉన్న ప్రదేశంలో పూయడం వల్ల చల్లదనం లభిస్తుంది. దురద తగ్గుతుంది. దీనితో పాటు, పుదీనా చర్మంపై ఉన్న బ్యాక్టీరియాను కూడా చంపుతుంది. ఇది ఇన్ఫెక్షన్ అవకాశాలను తగ్గిస్తుంది.

**ఈ విషయాలను గుర్తుంచుకోవడం కూడా ముఖ్యం**

ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, వర్షాకాలంలో దురదను నివారించడానికి చర్మాన్ని శుభ్రంగా ఉంచుకోండి. అధిక తేమను నివారించండి. ఎక్కువసేపు తడి బట్టలు ధరించవద్దు. దురద పెరిగితే లేదా గాయాలు ఏర్పడితే, ఖచ్చితంగా వైద్యుడిని సంప్రదించండి. సరైన జాగ్రత్తలు, ఇంటి నివారణలతో, మీరు ఈ సమస్య నుండి ఉపశమనం పొందవచ్చు. మీకు ఇప్పటికే ఏదైనా చర్మ సంబంధిత సమస్య ఉంటే అప్పుడు ఇంటి నివారణలను ప్రయత్నించకండి. చికిత్స కోసం వైద్యుడిని సంప్రదించండి.

# ఇలా చేస్తే ఆరోగ్య సమస్యల నుంచి బయటపడొచ్చు!

ఎనిమిది గంటలైనా కుర్చీలో కూర్చుని కంప్యూటర్‌పై పనిచేస్తూ ఉంటారు. ఇలా ఎక్కువ సేపు కూర్చోవటం వల్ల రకరకాల ఆరోగ్య సమస్యలు వస్తూ ఉంటాయి. ఈ సమస్యలు రాకుండా ఆఫీసులో కూర్చుని చేసే 'యోగా' ఇప్పుడిప్పుడే ప్రాచుర్యంలోకి వస్తోంది. అలాంటి యోగాసనాలేమిటో ఏమిటో చూద్దాం...

**విశ్రాంతి కోసం..**

ఎక్కువ సేపు కుర్చీలో కూర్చుని పనిచేస్తే ఒక విధమైన అలసట వస్తుంది. ఇది తొలగిపోవటానికి కుర్చీలో కూర్చునే విశ్రాంతి తీసుకొనే ఆసనం ఒకటుంది. కుర్చీలో నడుమును నిటారుగా ఉంచి...అరిచేతులను తొడలపై ఉంచాలి. మూడు నిమిషాలు కళ్లు మూసుకొని దీర్ఘశ్వాసలు తీసుకోవాలి. ఇలా రోజుకు కనీసం రెండు సార్లు చేస్తే అలసట తొలగిపోతుంది.

**నడుము నొప్పి పోవాలంటే..**


నడుము నెప్పి పోవాలంటే ముందు ఉన్న డెస్క్‌పై చేతులు ఉంచాలి. తల పైకెత్తి నడుమును ముందుకు వంచాలి. పది సెకన్ల తర్వాత నడమును లోపలికి వంచి తలను డెస్క్ వైపు వచ్చేలా వంచాలి. ఇలా పది సార్లు చేస్తే నడుము నెప్పికి కొంత ఉపశమనం లభిస్తుంది.

**అరచేయి.. మోచేతి నొప్పులు పోవాలంటే**

పిడికిలి బిగించి చేతిని ముందుకు చాపాలి. పిడికిలిని గుండ్రంగా ఎడమవైపునకు.. ఆ తర్వాత కుడివైపునకు తిప్పాలి. ఇలా పది సార్లు చేసిన తర్వాత రెండు చేతులను ముందుకు చాపి అరిచేతి భాగం ముందకు వచ్చేలా వేళ్లను లాక్ చేయాలి. ఇలా చేతులను ముందుకు.. వెనక్కు కదపాలి. ఇలా పది సార్లు చేయాలి. ఈ రెండు ఎక్సర్‌సైజ్‌ల వల్ల చేతుల నెప్పులు తగ్గుతాయి.

**తొడ కండరాల కోసం..**

ఎక్కువ సేపు కుర్చీలో కదలకుండా కూర్చుంటే తొడ కండరాలు బిగిసుకుపోతాయి. ఈ ఇబ్బందిని తొలగించటానికి– కుర్చీలో నిటారుగా కూర్చుని.. ఎడమ కాలి మడమను కుడి కాలి తొడపై పెట్టాలి. ఆ తర్వాత కళ్లు మూసుకొని 7 నుంచి 10 సార్లు దీర్ఘశ్వాసను తీసుకోవాలి. ఇలా చేస్తే తొడ కండరాలపై ఒత్తిడి తొలగిపోతుంది.





# మేలు చేసే మెంతి

మెంతి కూరని దీపనీ అంటారు. జఠరాగ్ని రాజిల్లజేస్తుంది కాబట్టి దీనికి ఈ పేరు వచ్చింది. మెంతి కూర చేదుగా ఉంటుంది కానీ ఆరోగ్యానికి చాలా మంచిది. మేథస్సుని పెంపు చేస్తుంది కాబట్టి మెంతికూరను 'మేథీ' అని కూడా అంటారు. దీనిని కొన్ని ప్రాంతాల్లో జ్యోతి అని కూడా పిలుస్తారు. దీనివల్ల మనకు అనేక ప్రయోజనాలు ఉన్నాయి.. అవేమిటో చూద్దాం..

- మెంతి కూర నాలుక మీద జిగురును తొలగిస్తుంది. నాలుకకు రుచి తెలిసేలా చేస్తుంది.
- వాత వ్యాధులతో బాధపడేవారికి ఇది మంచి ఔషధం. ఇది వేడిని పెంచుతుంది. అదే సమయంలో ఇది ఎసిడిటి పెంచుతుంది. అందువల్ల దీనిని కొద్దిగా తింటేనే మంచిది.
- అన్నం సహించటం లేదని సరిగ్గా తిండి అరగని వారికి మెంతికూర నోటికి రుచిని కలిగిస్తుంది.
- మధుమేహ వ్యాధి ఉన్నవారికి ఇది దివ్య ఔషధం. ప్రతి రోజూ క్రమం తప్పకుండా మెంతి కూర తింటే మధుమేహం నియంత్రణలో ఉంటుంది.
- మన శరీరంలోని విష దోషాలను ఇది హరిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది.
- రుతుస్రావం రాని వారు ప్రతి రోజు మెంతి కూర తింటే మంచిది. గర్భశయ దోషాలు ఉన్నా అవి తొలగిపోతాయి.
- ఉబ్బస రోగులకు కూడా మెంతి కూర ఉపకరిస్తుంది. మెంతి కూర ఆకుల్ని సన్నగా తరిగి కందిపప్పుతో ఉడికించి.. తాలింపు పెడితే రోగనిరోధక శక్తి బాగా పెరుగుతుంది.
- మెంతి ఆకులను ఎండబెట్టి మెత్తగా దంచి సీసాలో భద్రపరుచుకుంటారు. ఈ పొడిని కసూరి మెంతి అని పిలుస్తారు. అన్ని రకాల కూరలలోను దీనిని ఉపయోగించుకోవచ్చు.
- మెంతి ఆకుల గుజ్జును తలకు పట్టిస్తే జుట్టు మృదువుగా ఉంటుంది. ఈ గుజ్జును ముఖానికి రాసుకుంటే మెటిమలు తగ్గుతాయి.

# బియ్యం కడగకుండా వండితే ఏమవుతుందో తెలుసా?

మన దేశంలో బియ్యం, పప్పు ప్రధాన ఆహారం. చాలా మంది రోజూ బియ్యాన్ని తీసుకుంటారు. ప్రస్తుతం మార్కెట్లో బియ్యం అనేక రకాలుగా లభిస్తున్నాయి. చాలా మంది బియ్యం తినడానికి ఇష్టపడతారు. బియ్యం వండే ముందు నీటిలో బాగా కడగాలి, కానీ బియ్యం కడగకుండా వండితే ఏమవుతుంది? ఇది ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపిస్తుంది? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..

**బియ్యం కడగకుండా వండితే ఏమవుతుంది?**

మీరు మార్కెట్ నుండి ప్యాక్ చేసిన బియ్యాన్ని కొనుగోలు చేస్తే, మీరు దానిని 3 సార్లు నీటితో కడిగిన తర్వాత ఉడికించాలి. మీకు ఎక్కువ సమయం లేకపోతే, నీటితో కడగకుండా కుక్కర్ లేదా పాన్‌లో ఉడికిస్తే బియ్యంపై దుమ్ము, ధూళి, గులకరాళ్లు, మట్టి, పురుగులు, కీటకాలు మొదలైనవి ఉంటాయి. మీరు కేజీల ప్రకారం బియ్యం కొనుగోలు చేసి ఉంటే, అందులో ఎక్కువ మురికి ఉండే అవకాశం ఉంది. కాబట్టి, బియ్యం కడిగిన తర్వాతే వంటకు ఉపయోగించాలి.



బియ్యాన్ని శుభ్రమైన నీటితో సరిగ్గా కడగకపోతే, కడుపు నొప్పి సమస్యలు రావచ్చు. ఎందుకంటే, దానిలో ఉండే దుమ్ము, ధూళి శరీరానికి హాని కలిగించి అనారోగ్యానికి గురయ్యేలా చేస్తాయి. పదే పదే బియ్యం కడుగకుండా వండుకుని తింటే అనేక వ్యాధులు వస్తాయి. అలాగే, బియ్యం రుచి కూడా మారవచ్చు. అది చెడు వాసన లేదా చేదు రుచిని కలిగి ఉంటుంది. మీరు బియ్యాన్ని కడగకుండా వండినప్పుడు, దానిలోని అదనపు పిండి పదార్థం ఉడికి చిక్కగా మారుతుంది, దీనివల్ల బియ్యం జిగటగా మారుతుంది. ఈ జిగట బియ్యం తినడానికి కూడా రుచిగా ఉండదు.

ధూళి, దుమ్ము, బ్యాక్టీరియా, ఫంగస్ బియ్యం ఉపరితలంపై ఉంటాయి. ఇవి వండేటప్పుడు కూడా బియ్యంలోకి ప్రవేశిస్తాయి, కాబట్టి వండే ముందు బియ్యాన్ని నీటితో రెండు నుండి మూడు సార్లు కడగడం చాలా ముఖ్యం. బియ్యంలో సీసం, కాడ్మియం, ఆర్సెనిక్ వంటి భారీ లోహాలు ఉంటాయి. మీరు దానిని శుభ్రం చేసినప్పుడు, వీటిలో ఇరవై నుండి ముప్పై శాతం తొలగిపోతాయి. కొన్నిసార్లు బియ్యం ప్యాకేజింగ్ వల్ల మైక్రోప్లాస్టిక్‌లు కూడా అందులో కలిసిపోతాయి. కడిగి ఉడికించడం ద్వారా ఈ హానికరమైన మూలకాలను దాదాపు 40 శాతం తగ్గించవచ్చు.

**బియ్యాన్ని ఎలా శుభ్రం చేయాలి:**

బియ్యాన్ని సాధారణ నీటితో కనీసం రెండు నుండి మూడు సార్లు శుభ్రం చేయండి. మొదట్లో నీరు చాలా మురికిగా కనిపిస్తుంది. మూడోసారి కడిగినప్పుడు నీరు శుభ్రంగా, తెల్లగా కనిపిస్తుంది. ఇలా కడగడం వల్ల స్టార్చ్, ఫంగస్, వీవిల్స్, కీటకాలు, స్టార్చ్, బ్యాక్టీరియా తొలగిపోతాయి. వండిన తర్వాత, బియ్యం రుచిగా ఉంటుంది.

# ఆసియా కప్ 2025 నుంచి వైదొలగాలని భారత్ నిర్ణయం?




మరికొద్ది నెలల్లో జరగబోయే ఆసియా కప్‌పై ఉత్కంఠ నెలకొంది. జులై 24న బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో జరగనున్న ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) వార్షిక సర్వసభ్య సమావేశానికి వ్యతిరేకంగా బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. బంగ్లాలో నెలకొన్న రాజకీయ అనిశ్చితి పరిస్థితులు, ఆ దేశంతో భారత్ సంబంధాలు అంతత మాత్రంగా ఉన్న నేపథ్యంలో ఏసీసీ సమావేశం వేదికను మార్చాలని బీసీసీఐ డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. ఒకవేళ ఏసీసీ సమావేశ వేదికను ఢాకా నుంచి మార్చకపోతే ఆ మీటింగ్?లో ఆమోదించిన ఏ తీర్మానాన్ని అయినా బహిష్కరిస్తామని భారత క్రికెట్ బోర్డు స్పష్టం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో ఆసియా కప్ జరగడంపై సందిగ్ధం నెలకొంది. బంగ్లాదేశ్‌లోని ఢాకాలో ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) వార్షిక సర్వసభ్య సమావేశం జులై 24 న జరగనుంది. అక్కడ జరగబోయే ఏసీసీ మీటింగ్ హాజరుకామని ఇదివరకే భారత్ సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే బంగ్లాదేశ్‌తో భారత్ వన్డే, టీ20 సిరీస్‌లను బీసీసీఐ వాయిదా వేసింది. 2026 సెప్టెంబర్ నాటికి పోస్ట్?పోన్ చేసింది. అంతర్జాతీయ షెడ్యూల్ కఠినంగా ఉండటంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. కానీ బంగ్లాలో రాజకీయ అనిశ్చితి కారణంగా ఆటగాళ్ల భద్రత కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా, ఆసియా క్రికెట్ కౌన్సిల్?కి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఛైర్మన్, ఆ దేశ మంత్రి మొహ్సిన్ నఖ్వీ నేతృత్వం వహిస్తున్నారు. ఆ ఏసీసీ సమావేశం విషయంలో భారత్ పై ఒత్తిడి తీసుకురావడానికి మొహ్సిన్ నఖ్వీ ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే ఏసీసీ వేదికను మార్చమని బీసీసీఐ కోరిందని, ఇంకా ఆయన స్పందన రాలేదని సమాచారం. ”ఏసీసీ సమావేశ వేదిక ఢాకా నుంచి మారితేనే ఆసియా కప్ జరుగుతుంది. ఏసీసీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ సమావేశం కోసం భారత్‌పై అనవసరమైన ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. వేదికను మార్చమని ఇప్పటికే కోరాం. కానీ ఎటువంటి స్పందన రాలేదు. మొహ్సిన్ నఖ్వీ ఢాకాలో సమావేశాన్ని కొనసాగిస్తే అందులో తీసుకున్న ఏ నిర్ణయాన్నైనా బీసీసీఐ బహిష్కరిస్తుంది” అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. షెడ్యూల్ ప్రకారం ఈ ఏడాది సెప్టెంబర్లో ఆసియా కప్ జరగాల్సి ఉంది. ఈ టోర్నీ నిర్వహించే హక్కులు భారత్‌కు దక్కాయి. ఏసీసీ ఇంకా టోర్నమెంట్ షెడ్యూల్ లేదా వేదికను ప్రకటించలేదు. 2023లో పాక్‌లో ఆసియా కప్ ఆడేందుకు భారత్ వెళ్లలేదు. అప్పుడు భారత్ ఆడే మ్యాచ్‌లు తటస్థ వేదికైన శ్రీలంకలో జరిగాయి. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ కూడా తటస్థ వేదికైన దుబాయ్?లో జరిగింది. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌తో భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న క్రమంలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకున్నట్లు కథనాలు వెలువడ్డాయి. ఆసియా కప్ టోర్నీ నుంచి వైదొలగాలని బీసీసీఐ నిర్ణయించినట్లు వార్తలు వచ్చాయి. బీసీసీఐ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా సంస్థలు కథనాలు పేర్కొన్నాయి. దీనిపై ఇప్పటికే ఆసియా క్రికెట్ మండలి (ఏసీసీ)కి భారత బోర్డు సమాచారం ఇచ్చినట్లు సదరు కథనాలు వెల్లడించాయి. తద్వారా ఈ ఏడాది సెప్టెంబరులో జరిగే పురుషుల ఆసియా కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ అయిన భారత జట్టు ఆడే అవకాశాలు లేనట్లు స్పష్టం చేశాయి. ఇక, మహిళల ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ నుంచి కూడా వైదొలగాలని బీసీసీఐ నిర్ణయించినట్లు కథనాలు వచ్చాయి. ఈ క్రమంలో ఈ వార్తలపై బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా వివరణ ఇచ్చారు. ఈ ఊహాగానాలను ఖండించారు. ఆసియా కప్, ఉమెన్స్ ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్?లో పాల్గొనకూడదని బీసీసీఐ నిర్ణయించినట్లు కొన్ని వార్తా నివేదికలు తమ దృష్టికి వచ్చాయన్నారు. అలాంటి వార్తల్లో ఎలాంటి నిజం లేదని తెలిపారు. ఏసీసీ ఈవెంట్?లకు సంబంధించి బీసీసీఐ ఎటువంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. ఈ వార్తా కథనాలను ఊహాజనితమైనవిగా కొట్టిపారేశారు.



## మాంచెస్టర్‌లో చెత్త రికార్డును టీమిండియా చెరివేస్తుందా?

భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్ లో ప్రస్తుతానికి ఆథిత్య జట్టు 2-1తో ఆధిక్యంలో ఉంది. ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో నాల్గవ మ్యాచ్ జూలై 23 న ప్రారంభమవుతుంది. మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ గ్రౌండ్‌లో ఈ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో భారత జట్టుకు ఇంగ్లాండ్ స్టార్ ఆల్ రౌండర్, కెప్టెన్ బెన్ స్టోక్స్ నుంచి ఇబ్బందులు ఎదురు కానున్నాయి. అతడు ఈ స్టేడియంలో అటు బంతితో పాటు బ్యాట్‌తో కూడా అద్భుతంగా రాణించాడు. మాంచెస్టర్ వేదికగా బెన్ స్టోక్స్ ఆడిన కేవలం 8 మ్యాచ్‌లలోనే 2 సెంచరీలు, 3 హాఫ్ సెంచరీలు సాధించాడు. ప్రపంచంలోని అత్యుత్తమ ఆల్ రౌండర్లలో స్టోక్స్ ఒకడు. బెన్ స్టోక్స్ ఇప్పటివరకు భారత్‌తో జరిగిన సిరీస్‌లో భారీ ఇన్నింగ్స్ ఆడకపోయినా, తన బౌలింగ్‌తో టీమిండియా బ్యాటర్లను చాలా ఇబ్బంది పెట్టాడు. సిరీస్ లో భారత్‌కు కీలకమైన మాంచెస్టర్ టెస్టులో స్టోక్స్ తలనొప్పిగా మారే అవకాశం ఉంది. ఇది అతడికి అచ్చొచ్చిన మైదానం. మాంచెస్టర్ వేదికగా ఆడిన టెస్టుల్లో బ్యాట్, బంతితో మెరుగ్గా రాణించి రికార్డులు తన పేరిట లిఖించుకున్నాడు. మాంచెస్టర్ మైదానంలో ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ మొత్తం 8 మ్యాచ్‌లు ఆడాడు. స్టోక్స్ 579 పరుగులు చేశాడు. మాంచెస్టర్‌లో అతడు దాదాపు 54 సగటుతో పరుగులు సాధించాడు. 2 మైదానంలో బెన్ స్టోక్స్ రెండు శతకాలు, మూడు అర్ధ సెంచరీలు చేయడంతో భారత జట్టుకు మరో ప్లేయర్ నుంచి వచ్చే టెస్టులో ఇబ్బందులు తలెత్తనున్నాయి. బౌలింగ్ లో ఇక్కడ తక్కువ వికెట్లు తీసినా నిలకడగా బౌలింగ్ చేస్తూ బ్యాటర్లను కట్టడి చేయగలగే సత్తా ఉంది. ఈ సిరీస్‌లో బంతితో రాణించిన స్టోక్స్ మాంచెస్టర్‌లో బ్యాట్, బాల్ రెండింటితోనూ టీమిండియాకు ప్రమాదకారిగా మారే అవకాశం ఉందని మాజీ క్రికెటర్లు, విశ్లేషకులు భావిస్తున్నారు. భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య ఇప్పటివరకు 3 మ్యాచ్‌లు జరగగా... సిరీస్‌లో ఆతిథ్య జట్టు 2-1తో ఆధిక్యంలో ఉంది. నాల్గవ మ్యాచ్ జులై 23న మాంచెస్టర్‌లో జరగనుంది. భారత జట్టు 89 సంవత్సరాలలో ఇక్కడ ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా గెలవలేదు. ఈ మైదానంలో టీమిండియా ఇప్పటివరకూ 9 మ్యాచ్‌లు ఆడింది. కానీ విజయాన్ని రుచి చూడలేదు. అదే సమయంలో ఇంగ్లండ్ ఈ వేదికగా 4 మ్యాచ్‌లు గెలిచింది. ఐదు మ్యాచ్‌లు డ్రాగా ముగించింది. మరోవైపు సిరీస్ కోల్పోకూడదంటే భారత్ ఈ మ్యాచ్ గెలవడం చాలా అవసరం. ఒకవేళ భారత్ మాంచెస్టర్ టెస్ట్ మ్యాచ్ ఓడిపోతే సిరీస్‌ను కూడా కోల్పోతుంది. చివరి టెస్టులో గెలిచినా ప్రయోజనం ఉండదు. కనుక శుభ్‌మన్ గిల్ సేన కీలకమైన నాలుగో టెస్టులో విజయం సాధించాలని పట్టుదలతో ఉంది. మొదటి మూడు టెస్టుల్లో విఫలమైన ట్రిపుల్ సెంచరీ వీరుడు కరుణ్ నాయర్ పై వేటు వేస్తారని ప్రచారం జరుగుతోంది. అదే కనుక జరిగితే ధ్రువ్ జురెల్ లేక సాయి సుదర్శన్ లలో ఒకరు జట్టులోకి వస్తారు.

## పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో జాతీయ క్రీడా పాలన బిల్లు

### పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు



సోమవారం నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న జాతీయ క్రీడా పాలన బిల్లు, భారత్? క్రీడా రంగంలో కొత్త శకానికి నాంది పలుకుతుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్? రిజిజు అన్నారు. ఇదొక చారిత్రాత్మకమైన బిల్లుగా అభివర్ణించారు. ‘ఇప్పుడు ఈ బిల్లు ఆమోదం సజావుగా జరుగుతుందని ఆశిస్తున్నా. ఇంకా రెండు అంశాలు ఉన్నాయి. ఖేలో భారత్ నీతి, యాంటీ డోపింగ్ సవరణ బిల్లు. ఈ రెండు బిల్లులతో కలిపి పార్లమెంట్?లో చర్చించనున్నాం. సభ్యులంతా కచ్చితంగా చురుకుగా పాల్గొంటారని అనుకుంటున్నా. కొత్త బిల్లు ఆమోదం పొందిన తర్వాత, దేశంలో ఒక కొత్త క్రీడా సంస్కృతికి నాంది పలుకుతుంది. ఇప్పటికే ఖేలో ఇండియా కార్యక్రమం క్రీడలపై అవగాహనను పెంచింది’ అని కిరణ్ రిజిజు అన్నారు. 2019 నుంచి 2021 వరకు రెండు సంవత్సరాలు పాటు కిరెణ్ రిజిజు కేంద్ర క్రీడల మంత్రిగా ఉన్నారు. ఇక ఈ బిల్లు జాతీయ క్రీడా సమాఖ్యలు, ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్‌లో సుపరిపాలన కోసం స్పష్టమైన చట్టాన్ని రూపొందించడానికి ప్రయత్నిస్తోంది. ఎన్ఎస్ఎఫ్‌లు గుర్తింపు ఇవ్వడం, నిధులు మంజూరు చేయడం వంటి అంశాలు ఈ బిల్లులో ఉంటాయి. అంతేకాకుకండా క్రీడా నిర్వహణదారుల కోసం రెగ్యులేటరీ బోర్డును ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉంది. పరిపాలనా, ఆర్థిక, నైతిక ప్రమాణాల అమలును ఈ నియంత్రణ బోర్డు పర్యవేక్షించనుంది. ఈ బిల్లులో భాగంగా నియంత్రణ బోర్డుతో పాటు నైతిక, వివాద పరిష్కార సంఘాలు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉంది. ఇవి పరిపాలనలో పాదర్శకతను తీసుకురావడమే కాకుండా, క్రీడాకారులు, నిర్వహకుల మధ్య ఎన్నికలు, ఎంపికలు వంటి అంశాలపై తలెత్తే వివాదలను తగ్గించనున్నాయి. అయితే ఈ బిల్లును ఇండియన్ ఒలింపిక్ ఆసోసియేషన్ తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేసింది. ఎన్ఎస్ఎఫ్‌లకు నోడల్ బాడీగా నియంత్రణ బోర్డు ఏర్పడితే తమ హెూదాను దెబ్బతీస్తుందని భావిస్తోంది. ప్రభుత్వ జోక్యం కోసం భారత్?పై అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ సస్పెండ్ చేసే ప్రమాదం ఉందని ఐఓఏ ప్రస్తుత అధ్యక్షురాలు పీటీ ఉషా సూచించారు. అయితే అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీతో సంప్రదింపులు జరిపిన తర్వాతే బిల్లును రూపొందించినట్లు కేంద్రం తెలిపింది. 2036లో ఒలింపిక్స్ నిర్వహణ కోసం భారత్ బిడ్ వేయాలని చూస్తున్న నేపథ్యంలో ఐఓసీ ఉండటం చాలా కీలకమని కేంద్రం భావిస్తోంది.

## విల్ జాక్స్ మెరుపు శతకం




వైటాలిటీ టీ20 బ్లాస్ట్ 2025 లో సర్రే వర్సెస్ ససెక్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో సర్రే బ్యాటర్ విల్ జాక్స్ మెరుపు శతకంతో పాటు రెండు కీలక వికెట్లు పడగొట్టి తన ఆల్ రౌండర్ ప్రతిభను ప్రదర్శించాడు. అతని అద్భుతమైన ప్రదర్శనతో సర్రే జట్టు 7 పరుగుల తేడాతో విజయం సాధించి, సౌత్ గ్రూప్‌లో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. ఎడ్జ్ బాస్టన్‌లో జరిగిన ఈ ఉత్కంఠభరిత మ్యాచ్‌లో, సర్రే టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్‌గా బరిలోకి దిగిన విల్ జాక్స్ ఆరంభం నుంచే ససెక్స్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 59 బంతుల్లోనే 12 ఫోర్లు, 3 సిక్సర్లతో 100 పరుగులు సాధించి, తన టీ20 కెరీర్‌లో ఐదో శతకాన్ని నమోదు చేసుకున్నాడు. అతనితో పాటు జాసన్ రాయ్ 35 పరుగులు, ర్యాన్ పటేల్ 30 పరుగులు చేయడంతో సరే నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 204 పరుగుల భారీ స్కోరును సాధించింది. అనంతరం 205 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన ససెక్స్‌కు ఓపెనర్లు డేనియల్ హ్యూస్ (75 పరుగులు), టామ్ క్లార్క్ (41 పరుగులు) శుభారంభం అందించారు. అయితే, మిడిల్ ఓవర్లలో సరే బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ససెక్స్ రన్ రేట్ తగ్గింది. కీలక సమయంలో విల్ జాక్స్ బౌలింగ్‌లో 2 వికెట్లు తీసి ససెక్స్‌ను దెబ్బతీశాడు. సామ్ కరణ్ కూడా 4 వికెట్లతో అదరగొట్టాడు. చివరి వరకు పోరాడినప్పటికీ, ససెక్స్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 197 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ విజయం సర్రే జట్టుకు చాలా ముఖ్యమైనది. ఈ మ్యాచ్‌తో సర్రే ఇప్పుడు 2025లో 504 పరుగులతో 50.40 సగటు, 164.70 స్ట్రైక్ రేట్‌తో అత్యంత ప్రభావవంతమైన బ్యాటర్‌గా నిలిచాడు. అంతేకాకుండా, అతని చివరి ఐదు మ్యాచ్‌లలో స్కోర్లు 100, 52, 57, 31, 57 గా నమోదు కావడం అతని అద్భుతమైన ఫామ్‌కు నిదర్శనం. విల్ జాక్స్ ఈ సీజన్‌లో ప్రదర్శిస్తున్న ఈ ఆల్ రౌండర్ ప్రదర్శన, రాబోయే ఐపీఎల్ 2026 వేలంలో అతనికి మంచి ధర పలకడానికి దోహదపడుతుందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సర్రే జట్టు ఈ విజయం ద్వారా సౌత్ గ్రూప్‌లో 11 విజయాలు, కేవలం 3 ఓటములతో అగ్రస్థానానికి చేరుకొని నాకౌట్ దశకు చేరుకుంది. విల్ జాక్స్ ప్రదర్శన అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంది.

## వైభవ్ సూర్యవంశీపై కోహ్లీ ఫ్యాన్స్ ఆగ్రహం..


టీమిండియా అండర్-19 జట్టు ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ తన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించాడు. వన్డే సిరీస్‌లో అద్భుతమైన సెంచరీ సాధించి, టెస్ట్‌లోనూ మంచి ఫామ్ కనబరచినప్పటికీ, వైభవ్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు కారణమయ్యాడు. అయితే ఈ సారి అతని ఆట కాదు.. వైభవ్ ధరించిన జెర్సీనే వివాదానికి దారితీసింది. యూత్ టెస్ట్ మ్యాచ్ సందర్భంగా వైభవ్ సూర్యవంశీ మైదానంలోకి అడుగుపెట్టినప్పుడు వైభవ్ సూర్యవంశీ ధరించిన జెర్సీపై నంబర్ 18 అని ఉంది. యూత్ టెస్ట్ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ జెర్సీ నంబర్ 18 ధరించడం క్రికెట్ అభిమానులలో తీవ్ర ఆగ్రహాన్ని కలిగించింది. ఈ నంబర్ జెర్సీ దిగ్గజ క్రికెటర్ విరాట్ కోహ్లీకి చెందినది కావడమే దీనికి కారణం. విరాట్ కోహ్లీ రిటైర్ అయ్యే వరకు మరెవరూ ఈ నంబర్ జెర్సీ ధరించకూడదని కోహ్లీ ఫ్యాన్స్ తీవ్రంగా మండిపడుతున్నారు. అభిమానులు వైభవ్ 18వ నంబర్ జెర్సీని ధరించడం గమనించగానే.. సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున స్పందనలు వెల్లువెత్తాయి. విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుండి రిటైర్ అయిన తర్వాత కూడా, ఈ నంబర్‌ను మరెవరికైనా ఇవ్వడం సరికాదని చాలా మంది యూజర్లు తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. కొంతమంది బీసీసీఐని అప్పీల్ చేస్తూ, విరాట్ టెస్ట్ జెర్సీ నంబర్ 18ని రిటైర్ చేయాలని, తద్వారా భవిష్యత్తులో ఏ ఆటగాడు దీనిని ధరించకుండా చూడాలని అన్నారు. భారత టెస్ట్ క్రికెట్‌లో విరాట్ సాధించిన స్థానాన్ని, దాని గుర్తింపును ఎల్లప్పుడూ అలాగే ఉంచాలని అభిమానులు వాదిస్తున్నారు. విరాట్ కోహ్లీ తన అంతర్జాతీయ కెరీర్ మొత్తం జెర్సీ నంబర్ 18ని ధరిస్తూ ఎన్నో రికార్డులు నెలకొల్పాడు. ఈ నంబర్ కోహ్లీకి ఒక ప్రత్యేక గుర్తింపు. అతను టెస్ట్ క్రికెట్, టీ20ల నుండి రిటైర్ అయినప్పటికీ, వన్డేలలో ఇప్పటికీ చురుకుగా ఉన్నాడు. ఈ నేపథ్యంలో అండర్-19 క్రికెటర్ వైభవ్ అదే నంబర్ జెర్సీ ధరించడం అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. అయితే, ఈ విషయమై బీసీసీఐ అధికారికంగా స్పందిస్తూ, అండర్-19, ఇండియా ‘%ూ%’ జట్లకు లేదా డొమెస్టిక్ స్థాయి క్రికెట్‌కు జెర్సీ నంబర్లు కేవలం ఆటగాళ్ల అభిరుచిపైనే ఆధారపడి ఉంటాయని వివరించింది. అంతర్జాతీయ స్థాయిలో మాత్రమే జెర్సీ నంబర్లకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని బీసీసీఐ పేర్కొంది. అయినా కానీ, ఇది కోహ్లీ అభిమానులకు సంతోషాన్ని ఇవ్వలేదు. వారు సచిన్ టెండూల్కర్ జెర్సీ నంబర్ 10ని బీసీసీఐ రిటైర్ చేసిన ఉదాహరణను గుర్తు చేస్తున్నారు. సచిన్ అంతర్జాతీయ క్రికెట్ నుండి రిటైర్ అయిన తర్వాత, అతని 10 నంబర్ జెర్సీని మరెవరూ ధరించకుండా బీసీసీఐ గౌరవించింది. అదే విధంగా, కోహ్లీ నంబర్ 18 విషయంలో కూడా అదే గౌరవం ఉండాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్ నుండి పూర్తిగా రిటైర్ అయ్యే వరకు, ఈ నంబర్‌ను మరెవరూ ధరించకూడదని అభిమానులు కోరుకుంటున్నారు. ఇక, 14 ఏళ్ల వయసులోనే వైభవ్ సూర్యవంశీ అద్భుత ప్రతిభ చూపిస్తూ డొమెస్టిక్ స్థాయిలో తనదైన గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన యూత్ వన్డేల్లో ఆకట్టుకున్న అతను యూత్ టెస్ట్‌లో తన సత్తా చాటాడు. అలాగే, బౌలింగ్‌లో రెండు కీలక వికెట్లు తీసి, వికెట్ సాధించిన అతి పిన్న వయస్కుడైన భారత ఆటగాడిగా కూడా రికార్డు సృష్టించాడు. వైభవ్ టాలెంట్‌పై ఎవరికీ సందేహం లేదు. అతను ఒక ఆశాజనకమైన యువ ఆటగాడు. కానీ, కోహ్లీ వారసత్వంతో నాటకీయంగా ముడిపడిన 18 నంబర్ జెర్సీ ధరించడం అవసరమా అనే దానిపై మాత్రం భిన్నాభిప్రాయాలు చెలరేగుతున్నాయి. ఒకవైపు యువ ఆటగాళ్లకు తమకు నచ్చిన జెర్సీ నంబర్లు ధరించే స్వాతంత్ర్యం ఉండాలని వాదిస్తుండగా, మరోవైపు విరాట్ కోహ్లీ వంటి దిగ్గజాలకు గౌరవం ఇవ్వడం ముఖ్యమని కోహ్లీ అభిమానులు వాదిస్తున్నారు.



ఈ వివాదం రాబోయే రోజుల్లో ఎలాంటి మలుపు తిరుగుతుందో చూడాలి.

# రామయణలో పనిచేయడం గర్వంగా ఉంది

## హన్స్ జిమ్మర్‌తో కలసి సంగీతం అందిస్తున్న రహమాన్




నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'రామాయణ' భారీస్థాయిలో తెరకెక్కుతోంది. ఇక 'రామాయణ' రెండు భాగాలుగా విడుదల కానుంది. మొదటి భాగం2026 దీపావళికి, రెండవ భాగం 2027లో విడుదల కానుంది. ఇప్పటికే ఈ చిత్ర ప్రధాన తారాగణం ఖరారైంది. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. రూ.4000 కోట్లతో ఇది తెరకెక్కుతోంది. ఈ సినిమాకు హాలీవుడ్ మ్యూజిక్ దర్శకుడు హన్స్ జిమ్మర్‌తో కలిసి ఏఆర్ రెహమాన్ స్వరాలు అందిస్తున్నారు. తాజాగా ఈ సినిమా మ్యూజిక్‌పై ఏఆర్ రెహమాన్ ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడారు. ఇంత పెద్ద ప్రాజెక్ట్‌కు ఇలాంటి గొప్ప సంగీత దర్శకుడితో కలిసి పనిచేస్తానని నేనే కాదు.. ఎవరూ ఊహించి ఉండరని అన్నారు. రామాయణ' మన భారతీయ సంస్కృతి. ఇలాంటి ప్రాజెక్ట్‌లో అవకాశం రావడం నాకు గర్వంగా ఉంది. అంతా అనుకున్నట్లుగా జరిగి మీ ముందుకు దీన్ని తీసుకురావాలని కోరుకుంటున్నాను. నేను, హన్స్ జిమ్మర్ దీనికోసం ఎన్నో సెషన్‌లు వర్క్ చేశాం. మొదటిది లండన్‌లో, రెండోది లాస్ ఏంజెలెస్‌లో, మూడో సెషన్ దుబాయ్‌లో చేశాం. హన్స్ అన్ని విషయాల్లో నాలానే ఆలోచిస్తారు. మన సంస్కృతిపై ఎంతో గౌరవం ఉంది. తనకు ఏమైనా అర్థం కాకపోతే 'దీన్ని వెస్ట్రన్ స్టైల్‌లో కంపోజ్ చేయచ్చా' అని అడుగుతారు. రామాయణ సినిమా అందరూ ఆశ్చర్యపోయేవిధంగా రానుంది. కచ్చితంగా చరిత్ర సృష్టిస్తుందని రహమాన్ అన్నారు.హన్స్ జిమ్మర్ ఎన్నో హాలీవుడ్ సినిమాలకు సంగీతం అందించారు. 'డ్యూన్', 'ఇంటర్ స్టెల్లార్' వంటి చిత్రాలకు మ్యూజిక్ డైరెక్టర్‌గా తన ప్రతిభతో ఆకట్టుకున్నారు. రెండుసార్లు ఆస్కార్ అవార్డులను, ఐదుసార్లు గ్రామీ అవార్డులను సొంతం చేసుకున్నారు. ఇప్పుడు 'రామాయణ'కు మన లెజెండరీ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ ఆయనతో పాటు వర్క్ చేస్తున్నారు.

# మెగా 157 షూట్ పార్ట్ లీక్

## ఇలాంటి వాటిపై చర్యలు తప్పవని టీమ్ హెచ్చరిక



మెగాస్టార్ చిరంజీవి – అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతున్న 'మెగా 157' సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా కొనసాగుతోంది. ఈ చిత్రాన్ని 2026 సంక్రాంతికి విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. చిరంజీవి సరసన లేడీ సూపర్ స్టార్ నయనతార కథానాయికగా నటిస్తోంది. అయితే ఇప్పటివరకు ఈ సినిమాకు సంబంధించిన అధికారిక అప్డేట్లు– ఏవీ బయటకు రాకపోయినా, అభిమానులలో మాత్రం ఉత్కంఠ ఏ మాత్రం తగ్గడం లేదు. ఇప్పటివరకు షూటింగ్ వివరాలు బయటకు రాకుండా బాగా జాగ్రత్తలు తీసుకుంటున్న బృందానికి.. ఒక చేదు అనుభవం ఎదురైంది. ప్రస్తుతం కేరళలో జరుగుతున్న షెడ్యూల్‌లో చిరంజీవి – నయనతారపై కీలక సన్నివేశాలు, ఒక పాట చిత్రీకరిస్తుండగా, అందులో భాగంగా ఓ వీడియో లీక్ అయింది. ఆ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ విషయాన్ని గమనించిన చిత్రబృందం తాజాగా అధికారికంగా స్పందించింది.. అలాంటి లీక్‌లను పంచుకోవద్దని .. అభిమానులు మేకర్స్ నుండి వచ్చే అధికారిక అప్డేట్ కోసం ఓపికగా ఉండాలని, లీక్‌డ్ కంటెంట్‌ను షేర్ చేయకుండా సహకరించాలని బృందం విజ్ఞప్తి చేస్తోంది. 'ఇలా సెట్స్ లోపల తీసిన ఫోటోలు, వీడియోలు బయటకు రావడం వల్ల సినిమా మీద నెగిటివ్ ఎఫెక్ట్ పడుతుంది. పైగా ఇది కేవలం లీక్ కాదు, కాపీరైట్ హక్కుల ఉల్లంఘన కూడా. ఇలా ఎవరు చేస్తే, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఈ సినిమా జాగ్రత్తగా, ప్రేమతో, ఎంతో కష్టపడి చేస్తున్నారు. అందుకే ఫ్యాన్స్‌కి, మీడియా వేదికలకి ఒకే అభ్యర్థన, మాకు తోడుగా ఉండండి. అధికారిక సమాచారం రాగానే మేమే మీతో పంచుకుంటాం. మనమంతా కలసి ఈ ప్రాజెక్ట్‌ను అందంగా, బాగుపడేలా చూసుకుందాం. ఎలాంటి లీక్‌లు లేకుండా మనం సమర్థంగా ముందుకు సాగుదాం. మీ ప్రేమ, సహకారం కోసం ధన్యవాదాలు' అంటూ నోట్ విడుదల చేశారు. ఈ వార్త వైరల్ అవుతుంది.



# రెడ్ ఫ్రాక్‌లో గుబులు పుట్టించిన ప్రగ్య

అందం ఉంది .. వేడి ఉంది.. క్రీగంటి చూపులతో కల్లోలం సృష్టించగలదు.. వలపు బాణాలు విసిరి కుర్రకారును స్పెల్ బౌండ్ చేయగలదు. అందుకే జయాపజయాలతో సంబంధం లేకుండా ప్రగ్య జైశ్వాల్ తెలుగు చిత్రసీమలో వరుసగా అవకాశాల్ని అందుకుంటోంది. అఖండ లాంటి బ్లాక్ బస్టర్ లో నటించిన ప్రగ్య, ఇప్పుడు ఎన్బీకే సరసన -అఖండ 2 లోను అవకాశం అందుకుంది. మరోవైపు టైసన్ నాయుడు- అనే చిత్రంలోను కథానాయికగా నటిస్తోంది. ఒకేసారి టాలీవుడ్ లో క్రేజీ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. అదే సమయంలో ప్రగ్య తన అభిమానులకు సోషల్ మీడియాల్లో నిరంతరం టచ్ లో ఉంది. ఈ వేదికపై వరుస ఫోటోషూట్లతో వేడి పెంచుతోంది. తాజాగా ఈ ముంబై బ్యూటీ రెడ్ హాట్ లుక్ లో ప్రత్యక్షమైంది. హాఫ్ షోల్డర్ ఫ్రాక్ లో స్టన్నింగ్ ఫోజులతో గుబులు రేపింది. ప్రగ్య టోన్డ్ బాడీ .. థై థండర్ సొగసులు యూత్ కి స్పెషల్ ట్రీట్. స్టూడియో సెటప్ లో ఫోటోషూట్ ప్రగ్యను మరో స్థాయిలో ఎలివేట్ చేసింది. ముఖ్యంగా ఈ భామ టోన్డ్ బాడీ మెరుపులు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. ప్రగ్య ఇటీవల ముంబైలో తన బెస్ట్ ఫ్రెండ్స్ లక్ష్మి మంచు, రకుల్ ప్రీత్ లతో ఎక్కువగా షికార్లు చేస్తూ కనిపిస్తోందతి. ఆ ముగ్గురూ కలిస్తే రచ్చ రచ్చే. ఇంతకుముందు బీచ్ వెకేషన్ లో బోట్ షికార్ చేస్తున్న ఫోటోగ్రాఫ్స్ వైరల్ అయ్యాయి. బికినీ బీచ్ సెలబ్రేషన్, రెస్టారెంట్ పార్టీ, పబ్ లైఫ్.. కాదేదీ జాలీ లైఫ్ కనర్హం.

# నటుడు ఫిష్ వెంకటేశ్ కన్నుమూత



టాలీవుడ్‌లో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ టాలీవుడ్ నటుడు, కమెడియన్ ఫిష్ వెంకట్(53) కన్నుమూశారు. కొద్ది రోజుల క్రితమే ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరిన ఆయన కోలుకోలేక తుదిశ్వాస విడిచారు. కిడ్నీ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రిలో చేరారు. ఆయన మరణవార్త విన్న సినీ ప్రముఖులు, అభిమానులు సోషల్ మీడియాలో సంతాపం వ్యక్తం చేస్తున్నారు. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ఫిష్ వెంకట్ చికిత్సకు ఆర్థికసాయం అందించారు. తెలుగులో పలు చిత్రాల్లో ఫిష్ వెంకట్ నటించారు. తెలుగు సినిమాల్లో విలన్ అంటే కొందరు గుర్తొస్తారు.. అలాంటి వారిలో ఫిష్ వెంకట్ ఒకరు. మెయిన్ విలన్ పక్కన ఉండే పాత్రలో బోలెడన్ని మూవీస్ చేశారు.

# అన్నదమ్ముల అనుబంధం

## అన్నంటే మా అన్నే..ఆనంద్ దేవరకొండ



విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తోన్న సినిమా 'కింగ్డమ్' .ఇటీవల ఈ చిత్రం నుంచి 'అన్నా అంటేనే..' పాట విడుదలైన విషయం తెలిసిందే. అన్నదమ్ముల అనుబంధాన్ని చూపేలా ఉన్న ఆ పాట విని తాను భావోద్వేగానికి గురైనట్లు– విజయ్‌దేవరకొండ తమ్ముడు ఆనంద్ దేవరకొండ పోస్ట్ పెట్టారు. వారిద్దరి చిన్నప్పటి ఫొటోలతో చేసిన వీడియోను పంచుకున్నారు. ఈ పాట విని ఎమోషనల్ అయ్యాను. నాకెప్పుడు కష్టం వచ్చినా విజయ్ నాకోసం ముందుంటాడు. నా కలలను తనవిగా భావిస్తాడు. మన తోబుట్టు–వులు బయటకు కనిపించకుండానే మనపై ఎంత ప్రేమ చూపిస్తారో నాకు మా అన్నను చూసే అర్థమైంది. మన నుంచి ఏమీ ఆశించకుండానే ఎంతో ప్రేమ చూపిస్తారు. బహుశా ఈ పాట మా ఇద్దరి కోసమే రాసి ఉంటారు. అన్న అంటే నీలా ఉండాలని అంటూ విజయ్ దేవరకొండను ట్యాగ్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. తాజాగా 'కింగ్డమ్' నిర్మాత నాగవంశీ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ విజయ్ దేవరకొండపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విజయ్ 'అర్జున్ రెడ్డి'లో ఒకలా కనిపించారు. 'గీత గోవిందం'లో మరోలా కనిపించారు. ఈ రెండు సినిమాల తర్వాత అతడు తన నటనకు తగిన సినిమాలు చేయలేదని అలాంటి కథలు రాలేదని ప్రేక్షకుల్లో కంప్లయింట్ ఉంది. 'కింగ్డమ్'తో అది పోతుంది. విజయ్‌కు ఈ సినిమా సరిగ్గా సరిపోతుందని అన్నారు. దీంతో 'కింగ్డమ్'పై అంచనాలు నెలకొన్నాయి.

# ఓ పోరాట వీరుడి నేపథ్యంతో కథ అల్లాం

## హరి హర వీరమల్లుపై నిర్మాత ఎఎం రత్నం

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. ధర్మం కోసం పోరాడే యోధుడి పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ. దయాకర్ రావు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. నిధి అగర్వాల్, బాబీ డియోల్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. జూలై 24న విడుదల కానున్న 'హరి హర వీరమల్లు' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు, పాటలకు విశేష స్పందన లభించింది. ముఖ్యంగా ఇటీవల విడుదలైన ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ఆ ఉత్సాహంతో ప్రచార కార్యక్రమాల్లో చిత్ర బృందం జోరు పెంచింది.జూలై 21న హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించబోతున్నారు. అలాగే తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన లెజెండరీ నిర్మాత ఎ.ఎం. రత్నం.. సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను

పంచుకున్నారు. 17వ శతాబ్దం నేపథ్యంలో జరిగే కథ ఇది. బయట ప్రచారం జరుగుతున్నట్టుగా ఇది నిజ జీవిత కథ కాదు. ఓ కల్పిత పాత్రను తీసుకొని, దాని చుట్టూ కథ అల్లుకోవడం జరిగింది. హరి హర వీరమల్లు పేరు పెట్టడానికి కారణం ఏంటంటే.. హరి హర అంటే విష్ణువు, శివుడు కలయిక. అలాగే వీరుడిని సూచించేలా వీరమల్లు అని పెట్టాము. నేను 'భారతీయుడు' సహా ఎన్నో భారీ చిత్రాలను నిర్మించాను. అయితే నా సినీ జీవితంలో ఇంత సుదీర్ఘ ప్రయాణం చేసిన సినిమా ఇదే. దానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. అయితే ఇది పవన్ కళ్యాణ్ గారు డేట్స్ ఇచ్చినంత మాత్రాన వెంటనే పూర్తి చేయగలిగే సాధారణ చిత్రం కాదు. అత్యంత భారీ చిత్రం. సెట్స్, గ్రాఫిక్స్‌తో ముడిపడిన చారిత్రక కథ. అందుకే ఆలస్యమైంది. నేను నిర్మించిన సినిమాల్లో 90 శాతానికి పైగా విజయం సాధించాయి. ఆ అనుభవంతో చెప్తున్నాను.. హరి హర వీరమల్లు ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు. నేను రూపొందించిన ఎక్కువ శాతం సినిమాలు అలాగే ఉంటాయి. జూలై 24 తెల్లవారుజాము నుంచి షోలు వేయాలని మేము భావించాము. కానీ అభిమానులు ముందురోజు రాత్రి నుంచే షోలు వేయాలని కోరుతున్నారు. వారి కోరిక మేరకు జూలై 23 రాత్రి నుంచి షోలు వేసే ఆలోచనలో ఉన్నాము. ఖుషి, బంగారం తర్వాత పవన్ కళ్యాణ్ గారితో చేసిన మూడో చిత్రమిది. పవన్ కళ్యాణ్ గారు జాతీయ నాయకుడిగా ఎదిగారు. ఆయన సినిమా వస్తుందంటే దేశవ్యాప్తంగా దృష్టి ఉంటుంది. అందుకే మేము బాధ్యతగా భావించి, మరింత శ్రద్ధగా సినిమాని రూపొందించాము. పవన్ కళ్యాణ్ గారి గౌరవానికి తగ్గట్టుగా సినిమా ఉంటుంది. అలాగే పవన్ గారి అభిమానులతో పాటు, దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను.. ఈ సినిమా మెప్పిస్తుందనే నమ్మకం ఉంది.మా అబ్బాయి అని చెప్పడం కాదు కానీ, జ్యోతికృష్ణ దర్శకత్వ ప్రతిభ చూసి ఆశ్చర్యపోయాను. మేమందరం చూడని ఓ కొత్త కోణంలో ఈ కథని చూశాడు. మన చరిత్రను ముడిపెడుతూ ఈ తరానికి చేరువయ్యేలా.. ఇండియన్ జోన్స్ తరహాలో సినిమాని గొప్పగా మలిచాడు. సాంకేతికంగా కూడా ఎంతో ఉన్నతంగా ఆలోచించాడు. జ్యోతికృష్ణ పనితీరు చూసి పవన్ కళ్యాణ్ గారు కూడా ప్రశంసించారు.



Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463